శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంచమ ముద్రణము ' వెల రూ 4-0-0 -
(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)
సంస్కృత మూలము శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్య విశేషార్థ వివరణలుగల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. భద్రపరుచు పైండు.
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7, కంబుకెట్టి వీధి — జి. టి. మద్రాసు.

Morning Edition

ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No.M. 1118 Vol 36 No. 168 MONDAY 19th SEPTEMBER 1949 వెలఒకఅణా } Founder: K.NageswaraRao

కావలెను
"ప్రసిద్ధిచెందిన ఒక పెద్ద బ్రిటిషు కంపెనీకి హైదరాబాదు సంస్థానమందు (బెరంగాబాదు వరంగలు, బీదరు, మెహబూబునగరు జిల్లాలలోను హైదరాబాదు నగరములోను) పని చేయుటకు 'జూనియరు సీల్డు సేల్సుమెన్' కావలయును సంస్థానమునకుగాని దాని పరిసర తెలంగాణా ప్రాంతములకుగాని చెంది, తెలుగు, హిందూస్తానీభాషగా మాట్లాడగలవారికి ప్రాధాన్య మీయబడును క్యాష్ సెక్యూరిటీ అవసరము దరఖాస్తులు బాక్సు నంబరు 1488 C/o ఆంధ్రపత్రికకు పంపవలయును

డాలర్‌తో బ్రిటిష్ పౌను మారకం రేటు తగ్గింపు

రూపాయి విలువ తగ్గింపు

ఢిల్లీకి ఆంధ్రమహాసభ రాయబారవర్గం

20-న ప్రధానామాత్యుని సందర్శించే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 నాయకత్రయ నివేదికలోని సూచనల ననుసరించి సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును కోరుటకై ప్రధానామాత్యుని కలుసుకొనుటకు ఆంధ్ర మహాసభ రాయబారవర్గ మొకటి నేడు ఢిల్లీ చేరినది దీనికి మహాసభ నిర్వాహకాధ్యక్షుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు నాయకుడు. మొపలికంటి తిరుమలరావు, కల్లూరి సుబ్బారావు, గుళ్ళపల్లి పున్నయ్యశాస్త్రి, కొల్లిపర రామణయ్య నాయుడు, తట్టా రాఘవాచార్యులు, వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు సభ్యులు.

ఈ రాయబారవర్గం 20-వ తేదీన ప్రధానామాత్యుని సందర్శించునని తెలిపినది. వీరు రాష్ట్రపతి పట్టాభిసీతారామయ్య, రాజ్యాంగ పరిషద్వ్యక్తుడు కాకేంద్ర ప్రసాదుగార్లనుకూడా సందర్శించెదరని తెలిపినది.

భారతప్రభుత్వ నిర్ణయం

మార్కెటులో తికమక ఏర్పడకుండా మూడురోజులు సెలవు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 - ప్రపంచ ద్రవ్యనిధివారితో సంప్రదించిన మీదట, భారతప్రభుత్వం పౌండువిలువ ఎంతతగ్గించబడినదో రూపాయి విలువనుకూడా అంతే తగ్గించుటకు నిశ్చయించినదని నేడు అధికార ప్రకటన చేయబడినది.

సోమ, మంగళ, బుధ వారములు, అనగా సెప్టెంబరు 19, 20, 21 వ తేదీలం ప్రభుత్వ సెలవు దినములని నేడు వెలువడిన అసాధారణ గజెట్‌లో ప్రకటింపబడినది.

పౌండు విలువను తగ్గించుటకు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన నిర్ణయమునుసరించి భారత ప్రభుత్వమును, పై నిర్ణయమును చేసినది. మార్కెట్లలో స్పెక్యులేషను, అస్థిరత్వము నివారించుటకు ఈ నిర్ణయము ఉద్దేశింపబడినది.

ప్రపంచ ద్రవ్య నిధివారితో సంప్రదించిన మీదట స్టెర్లింగు విలువ ఎంత తగ్గింపబడినదో, రూపాయి విలువనుకూడా అంతే తగ్గించుటకు భారతప్రభుత్వమునిశ్చయించినది. దీనివల్ల ఏర్పడే రూపాయిక్రొత్తరేటు పైమూడు రోజుల సెలవుపూర్తికాకమునుపే అమలులోకి వస్తుంది.

ప్రభుత్వప్రకటన ఫలితముగా ప్రభుత్వ ట్రెజరీలు, బ్యాంకులు, స్టాక్ బులియన్, వస్తుమారకములు, ఇంకా ఇతరమైన ద్రవ్య వినిమయకేంద్రములు 19, 20, 21 తేదీలలో తమ కార్యక్రమాన్ని నిలిపివేస్తాయి. తపాలాఫీసులుకూడ మూసివేయబడతాయి. కాని ఇతర సెలవురోజులలోవలెనే పని చేస్తాయి. ప్రభుత్వ కార్యాలయాలు మాత్రం మామూలుగా పనిచేస్తూనే వుంటాయి. వాటికి ఈసెలవు వర్తించదు.

'స్టాలిన్ ఆరోగ్యం అమోఘంగా వున్నది'

లండన్, సెప్టెంబరు 18 రష్యా విదేశాంగమంత్రి విషిన్‌స్కీ లండన్‌నుంచి న్యూయార్కుకు ప్రయాణమై వెళ్ళబోయేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ నియంత జోసెఫ్ స్టాలిన్ ఆరోగ్యం "అమోఘంగా" వున్నదని చెప్పారు. వీరు మరికొద్దిరోజులు వస్తున్నారు.

పాకిస్థాన్ ఆలోచన

కరాచీ, సెప్టెంబరు 19. పౌండు విలువను తగ్గించటంవల్ల ఏర్పడిన పరిస్థితిని పాకిస్థాన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు నేటి రాత్రి యిక్కడ తెలిపినది

పాకిస్థాన్ రూపాయి విలువలో మార్పునుగూర్చి ప్రభుత్వం త్వరలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని కూడ తెలిసినది.

సెప్టెంబరు 19 సోమవారమును, 20 మంగళవారమును బ్యాంకి సెలవుదినాలుగా ప్రకటించుటకుకూడ పాకిస్థాన్ ప్రభుత్వం నిశ్చయించింది. ఆ రెండురోజులు బ్యాంకులు, స్టాక్ ఎక్స్‌ఛేంజిమాత్రమే మూసివేయబడతాయని అని పబ్లిక్ సెలవుదినాలు కావని ప్రకటన చేయబడింది.

స్వతంత్ర సైరినైకా

నూత్నరాజ్యాంగం అమలు

బెంఘాజీ, సెప్టెంబరు 18: లిబియాలో ఒకప్పుడు భాగంగా వున్న సైరినైకా నేటితో స్వతంత్రరాజ్యమైనది 10లక్షల మంది సెనుస్సీ అరబ్‌లలో 4 వ వంతుకు అధిపతియైన ఎమిర్ సయ్యద్ ఇడ్రిస్ ఎల్ సెనుస్సీ నేడు రాజ్యాంగమును ప్రకటించాడు.

సైరినైకాకు ఆంతరంగిక వ్యవహారాల్లో మాత్రము స్వాతంత్ర్యము నిస్తూ గత శుక్రవారంనాడు బ్రిటిష్ పరిపాలకుడు కాండోల్ ప్రకటన చేశాడు. యీ రాజ్యాంగము ప్రకారం పరిపాలనా నిర్వహణం నామినేట్ చేయబడిన మంత్రివర్గం చేతిలో వుంటుంది.

ఎమీర్ వంశమునకు వారసత్వపు హక్కులను, ఎమీర్ లేనప్పుడు ప్రతినిధిని నియమించే అధికారమును రాజ్యాంగం ప్రసాదిస్తున్నది.

సైరినైకాను తిరిగి ఎప్పటికీ ఇటాలియన్ పరిపాలన క్రిందకు పోనివ్వమని బ్రిటను గత యుద్ధ సమయంలో వాగ్దానం చేసినది.

చంద్రనగర్‌లో వ్యక్తి సత్యాగ్రహం

వచ్చే నెలాఖరుకు విలీన క్రియ జరక్కపోతే తప్పదు

చంద్రనగర్, సెప్టెం 18:—చంద్రనగర్‌ను అక్టోబరు 31 వ తేదీకల్లా ఇండియాలో విలీనం చెయ్యకపోతే వ్యక్తి సత్యాగ్రహమును ప్రారంభించాలని నేడిక్కడ ఒక బహిరంగసభలో తీర్మానింపబడింది. సత్యాగవోద్యమానికి ప్రయత్నాలు చేయటానికొక కార్యాచరణ సంఘం నియమింపబడింది.

సెప్టెంబరు 21 తేదీకల్లా చంద్రనగర్ విలీనం జరగకపోతే చంద్రనగర్ పరిపాలక వర్గం రాజీనామా నివ్వటానికి సిద్ధంగా వుండాలనికూడా సభలో హెచ్చరిక చేయబడినది.

ఫ్రెంచి స్టాక్ మార్కెట్

పారిస్, సెప్టెంబరు 18 ఫ్రెంచి స్టాక్ మారకం మార్కెటును రేపంతా మూసివేస్తారు. ఫ్రెంచి మంత్రివర్గం సమావేశమవుతున్నది.

కాశ్మీర్ కమీషన్ పునః సమావేశం

భారతప్రభుత్వ మెమొరాండం పరిశీలన

త్రినగరం, సెప్టెంబరు 18 కాశ్మీర్ కమీషన్‌వారు నేడు మరల సమావేశమై, పరిష్కార్తృత్వ ప్రతిపాదన సందర్భంలో భారత ప్రభుత్వం పంపిన మెమొరాండంపై చర్చ సాగించారు. మెమొరాండానికి ఈ రాత్రి సమాధానం తయారు చేస్తారని తెలిసింది.

కమీషను ఇక ఏ చర్య తీసికొంటుందన్న విషయమై కమీషన్ వర్గాలు భారంగా ఉన్నప్పటికీ, ఇక జరుగ చేయగలిగిందల్లా కాశ్మీర్ తగాదాను గురించి వివరంగా ఒక నివేదికను భద్రతామండలికి సమర్పించటమేనని ఇక్కడి అభిజ్ఞవర్గాలు ఉద్ఘాటిస్తున్నవి.

ఇకనుంచీ స్టర్లింగ్‌కు 2 డా॥ 80 సెంట్లే:

సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ప్రకటన

లండన్, సెప్టెంబరు 18 : బ్రిటిష్ నాణెం పౌను విలువను రేపటినుండి తగ్గించడమైనట్లు బ్రిటన్ ఖజానా మంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ బిబిసిద్వారా నేటిరాత్రి ప్రత్యేక బ్రాడ్‌కాస్ట్ ప్రసంగములో ప్రపంచానికి వెల్లడిచేశాడు. పౌనుకు ఇదివరకు 4 డాలర్ల 3 సెంట్లు ఇచ్చేవారు. ఇక 2 డాలర్ల 80 సెంట్లు మాత్రమే ఇస్తారు.

బంగారం దరకూడా ఈ ప్రకారం నిర్ణయమవుతుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఈ కొత్తరేట్లను ఆమోదించింది.

సోమవారంనాడు బ్యాంకులూ, స్టాక్ ఎక్స్ఛేంజీలు మూసివేయబడునని బ్రిటిష్ ప్రభుత్వం అధికార ప్రకటన చేసింది.

దక్షిణాఫ్రికా స్టెర్లింగు విలువకూడా తగ్గించబడింది.

ఆహార పదార్థాలకు తాము పెట్టే మద్దతును హెచ్చించమని ప్రభుత్వం ఇది వరకే ప్రకటించింది. ఇంత వరకూ 4½ పెన్నీలకు దొరికే రొట్టె ఇక 6 పెన్నీలకు లభిస్తుంది. వీండి ధరకూడా ఆ రేటునే 14 రోజులలో పెరుగుతుంది. అని క్రిప్స్ అన్నాడు.

ఈ విలువ తగ్గింపు తక్షణ ఫలితం, డాలర్ మార్కెట్లలో బ్రిటిష్ వస్తువులకిరాకీ హెచ్చుటా, ఈ దేశంలో బ్రిటన్నే డాలర్ వల్ల లభించే వస్తువులధర పెరుగుటయే వని ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయపడుచున్నారు.

అయితే, ఈ విలువ తగ్గింపువల్ల దేశంలో నాణాల విలువకు వర్తించదు. కనుక ఈ దేశంలోని దుకాణాలలో ధరలు చాలావరకూ ఇప్పటి మాదిరిగానే వుంటాయి సేవింగ్సు విలువకూడా మారదు.

ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, దక్షిణాఫ్రికా, ఇండియా, పాకిస్తాన్, సిలోన్ బ్రిటన్‌ను అనుసరించి, తమ తమ నాణాల విలువను తగ్గిస్తవని భావించడమవుతున్నది.

బెల్జియం, స్విట్జర్లాండు, ఇటలీ దేశాలు డాలరుతో ప్రస్తుతం తమకున్న మారకంరేటును మార్చుకోవు.

క్రిప్స్ ప్రసంగం

క్రిప్స్ తన ప్రసంగంలో ఇట్లా తెలియచేశాడు "అంతర్జాతీయ ద్రవ్యనిధిని సంప్రతించాము. ఈ కొత్తరేటుకు వారు ఆమోదం తెలిపారు. 19 వ తేదీ సోమవారంబ్యాంకులు స్టాక్ ఎక్స్ఛేంజీలుమూసివేయబడతాయి. రాజుగారి ప్రకటన ప్రకారం ఇది జరిగింది. ఆ ప్రకటన లండన్ గెజట్‌లో ప్రచురితమవుతుంది. ట్రస్టీ సేవింగ్సు బ్యాంకులు పోస్టాఫీసు 'సేవింగ్సుబ్యాంకులు తెరచే వుంటాయి.

ఈ కొత్త మారకం రేటు ఎంతకాలం అమలులో వుంటుందో నిర్ణీతం కాలేదు. తిరిగి ప్రకటించే వరకూ వుంటుంది. నేను అమెరికా నుండి బయలుదేరకమునుపే ఈ నిర్ణయం జరిగింది. ఇదిచాలా ప్రధానమైనచర్య. స్టెర్లింగు డాలరు చిక్కులు తీరేటట్లు కనిపించకపోవడం వల్లనే ఈ చర్య తీసుకోవలసి వచ్చింది.

క్రిప్స్ తన ప్రసంగం ప్రారంభంలో తాను, విదేశాంగమంత్రి బెవిన్ వాషింగ్టన్ వెళ్ళకముందే ఇల్లా మార్పుచేయడానికి నిశ్చయించడమైనదనీ, అమెరికా, కెనేడా మిత్రులకూ, కామన్వెల్తు సభ్యులకూ ముందుగా తెలపాలనే ఉద్దేశంతోనే అప్పుడు ఈ విషయం వెల్లడించలేదనీ, అదికాక ఈ ఏర్పాట్లు అన్నీ జరగడానికి కొంతకాలం పట్టిందనీ అన్నాడు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 18: అంతర్జాతీయ ద్రవ్యనిధి బ్రిటిష్‌పౌను, దక్షిణాఫ్రికా పౌను, ఆస్ట్రేలియా పౌను నార్వేజియన్, ఇండియా రూపాయి, డెన్మార్కు క్రోనర్ నాణెముల విలువలలో మార్పులు వచ్చినట్లు ప్రకటించింది.

చైనా యుద్ధం:—

అమోయ్ నగరానికి కమ్యూనిస్టు ప్రమాదం

హాంకాంగ్, సెప్టెంబరు 18: ఫార్మోజా ద్వీపపు ఉత్తరభాగానికి 102 మైళ్లు పడమరగానున్న పింగ్టాన్ దీవిని జనరల్ చెన్సీక్రిందనున్న కమ్యూనిస్టుసేవ లాక్రమించుకున్నవని నేటివార్తలు తెలుపుతున్నవి.

ఈ దీవి కమ్యూనిస్టులవశం కావడంతో ఫార్మోజాకు పోయేమార్గం, అమోయ్ రేవు పరిధులను చేరవేసే మార్గం బంధింపబడినట్లేనని భావింపబడుతున్నది. అంతేకాక ఈ విజయంతో ఫార్మోజాపై లంఘించడానికి కమ్యూనిస్టులకు మరొక సులువైన ప్రదేశం లభించినట్లయిందనీ కూడా ఇక్కడ భావింపబడుతున్నది.

అమోయ్ రేవు పట్టణానికి 20 మైళ్లు పడమరగానున్న చాంగ్‌చౌ నగరంలోకి కమ్యూనిస్టులు ప్రవేశించి ఆక్రమించుకున్నారని ధ్రువపడని చైనీస్ వార్తలు చెబుతున్నవి చాంగ్చౌ పడిపోతే అమోయ్‌కు గల సేలమార్గాలన్నీ బంధింపబడ్డట్లే.

చైనీస్ జాతీయ ప్రభుత్వం విధించిన దిగ్బంధము నుల్లంఘించి రెండు పెద్దపరకు నౌకలు షాంఘై రేవులో నేడు ప్రవేశించినవని నమ్మదగిన వర్గాల ద్వారా తెలిసింది. గత జూన్ 21 వ దిగ్బంధం ప్రయోగింపబడిన తర్వాత ఇంత పెద్ద నౌకలు దిగ్బంధాన్ని ఉల్లంఘించటం జరగలేదని ఆ వర్గాలు చెబుతున్నవి. ఈ రెండు నౌకలను షాంఘై రేవు వరకూ ఏదేశంవో తెలియని ఒక డిస్ట్రాయర్ నౌక సురక్షితంగా చేర్చినదనీ, అని రేవులోకి చేరగానే జాతీయ ప్రభుత్వపు విమాన మొకటి నగరంమీదుగా ఎగిరినదనీ కూడా తెలిసినది.

'ఇండియా ప్రపంచానికి తలమానికం కావాలి'

ఫరీద్‌కోటలో నెహ్రూ ఉద్బోధ

ఫరీద్‌కోట, సెప్టెంబరు 17: "ప్రపంచానికంతకూ భారతదేశం ఆదర్శప్రాయమైన దేశంగా పెంపొందాలి. కేవలం ఆయుధ, ధన సంపత్తులలోనేకాదు. నాగరకతా సంస్కృతులలోకూడా ఈదేశం ప్రపంచానికంతకు మేలుబంతికావటం మన పరమాశయం. అమెరికా ప్రజలు చాలా ప్రతిభావంతులు, కాని మనంకూడా వారితో సరిసమానం కాలేకపోతామనటానికి మనలోవున్న లోపమేమిటి?" అని ప్రధాని నెహ్రూ ఈవేళ ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసించారు.

ప్రధాని నెహ్రూ, తమ తూర్పు పంజాబ్ పర్యటన కార్యక్రమంలో ఈవేళ ఫరీద్‌కోటలో యేర్పాటుచేయబడిన బహిరంగసభలో ఇలా ఉపన్యసించారు. సభకు 40,000 మంది ప్రజలు వచ్చారు. ఆదిలో నాయకుని సందర్శార్థం ప్రజలు ముందుముందుకు తోసుకురావటానికి ప్రయత్నించటంతో కొంత గల్లంతు జరిగింది కాని వెంటనే తగ్గిపోయింది. ప్రధాని ఇలా అన్నారు:

'ప్రజా బాహుళ్యాన్ని, ఉత్తమస్థితికి తీసుకురావటానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించుతోంది. భారతదేశాన్ని ప్రపంచంలోకెల్లా ఆదర్శ ప్రాయమైన దేశంగా తయారుచేయాలని ప్రయత్నించుతున్నాం. ఒక్క ఆయుధ, ధన సంపదలలోనే కాదు. నాగరకతా సంస్కృతులలో సహితం అలా పెంపొందాలి. అమెరికాప్రజలు చాలా ప్రతిభావంతులు. కాని మనం మాత్రం అంతేశ్యం కావటానికి యేమిటి మనకున్నలోటు?

మూడు సంవత్సరముల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. కాని ఆవేళ ఫరీద్‌కోట సంస్థానం అధికారులు నన్ను నగరద్వారంలోనే ఆపివేశారు. నేను నిషేధాజ్ఞలను ఉల్లంఘించాను. కాని అటుపైన మహాద్భుతమైన పరిణామాలు జరిగిశాలం మారిపోయింది.

'ఆనాటి నా ఉపన్యాసంలో, విదేశ ప్రభుత్వం ఇక నెంతోకాలం మనదనీ, దాని పరిణామం సంస్థానంకూడా అనుభవించవలసివస్తుందనీ అన్నాను. కాని ఆ నాడు అదంతా పట్టి దురాలోచనన్నారు వాస్తవిక పరిస్థితులతో సంబంధంలేని పట్టి వ్యర్థప్రసంగమన్నారు. కాని అలాంటిదిజరుగబోతోందని నేను ఆ నాడే తెలుసుకో గలిగాను

'నా తూర్పుపంజాబు పర్యటన సంతాపూడు రోజులలో ముగించుకోవలసి వుంటుంది. నేనీ ప్రాంతాలకు వచ్చి చాలా రోజులైంది. అయినా అన్ని నగరాలకూ రాగలగటం అసంభవం. అమృతసర్ వంటి ప్రధాననగరాన్నే సందర్శింపలేక పోతున్నాను, మొదట ఫరీద్‌కోటను కార్యక్రమంలో వేసుకోలేదు. కానీ మీరు నా పట్ల చూపిన ఆదరాభిమానాలవల్ల, మీరు నన్ను వచ్చి తీరవలెనని పట్టిచేయటంవల్లా నేను మరో పర్యాయం ఇక్కడికి రావలసివచ్చింది. ఇందువల్ల ఇక్కడవున్న నా పాతమిత్రుల సందర్శనకలుగుటకే పావకాశం కలిగింది.

'సంస్థానాల నన్నిటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. అథవా యేఒకటి రెండు సంస్థానాలో మిగిలివున్నా ఆ సంస్థానాలలోని పరిపాలనా విధానాలను పూర్తిగా మార్చివేయటం జరిగింది.

(4-వ పేజీ చూడుడు)

కరాచీలో హైద్రాబాద్ దినం

భారతప్రభుత్వ విధానంపై పిరోజ్ ఖాన్‌నూన్ దూషణ: అసందర్భారోపణలు

కరాచీ, సెప్టెంబరు 18: హైదరాబాదుపై భారత ప్రభుత్వం పోలీసు చర్య తీసికొని సంవత్సరమైన సందర్భాన నిన్న కూడ ప్రపంచ ముస్లిమహాసభ ఆధ్వర్యాన ఒక బహిరంగసభ జరిగింది. రజాకార్ నాయకుడు కాశింరజ్వీనీ, మీర్‌లాయక్ అలీనీ, అతని మంత్రివర్గంలో ఉండిన మిగతా వారినీ, తదితర హైదరాబాదు ముస్లిం నాయకులనూ వెంటనే విడుదల చేయాలనీ, హైదరాబాదు వ్యవహారాల పరిశీలకుడు అక్యరాజ్య సమితి ఆధ్వర్యాన ఒక నిష్పక్షిక విచారణ సంఘమును నియమింపవలెనీ ఈ సభలో తీర్మానించారు. 'మౌలిక్ ఫిరోజ్ ఖాన్‌నూన్ ఈ సభలో ఉపన్యసిస్తూ, భద్రతామండలి, ఆంగ్లో అమెరికన్ 'ముఠా' ప్రాబల్యంవల్ల హైదరాబాదు సమస్యను జారవిడిచిందన్నాడు. భారతదేశంచేసేది క్రమమైనా అక్రమమైనా ఈ ముఠా ఆదేశాన్నే బలపరుస్తున్నదనీ, కమ్యూనిజం అంటే గల భయమే అందుకు కారణమనీ, అసలు పాకిస్తాన్ ప్రజలే కమ్యూనిజానికి సన్నిహితులనీ, ఆంగ్లో అమెరికన్ ముఠా తమ క్షేమంకోసమైనా పాకిస్తాను ప్రజలనూ, ప్రపంచంలోని ముస్లిములందరినీ న్యాయదృష్టితో చూడాలనీ అతడు అన్నాడు.

భారత ప్రభుత్వాన్ని దూషిస్తూ, హైదరాబాదు, కాశ్మీర్, జూనాగఢ్ సంస్థానాల విషయంలో భారత ప్రభుత్వం హిట్లరుపద్ధతులు, ఫాసిస్టువిధానాలను అవలంబిస్తోందనీ, భారత ప్రభుత్వ విధానం, మోసం కుట్రితెలులపై ఆధారపడి ఉన్నదనీ అన్నాడు. 'ఖడ్గాన్ని నమ్ముకొనే' వారు ఖడ్గానికే ఎరఅవుతారని కూడా పిల్లి శాపనార్థాలు పెట్టాడు

బెలూచిస్తాన్‌లో పాకిస్తాన్ ప్రధాన సలహాదారుగా ఉంటున్న కాజీఇస్సా మాట్లాడుతూ, హైదరాబాదు విషయం భారత ప్రభుత్వ విధానాన్ని విమర్శించి అన్యాయ చర్యకు కాపట్యపు రాజ్యాలన్నిటితో పాకిస్తాన్ తెగ తెంపులు చేసుకోవాలన్నాడు

కేశవర్ధని
నెమిటి పింఛం కూడ ముచ్చటగా వుంటుంది. నారీమణి దీర్ఘశిరోజాలు అంతకన్న ముచ్చటగా వుంటాయి
ఉపయోగించి కేశ సౌందర్యాన్ని పెంపొందించుకోండి.
కేశవర్ధని అ 14, షాంపూ అ 14 అందరు దీలర్లవద్ద లభిస్తాయి
లేక సౌత్ ఇండియా కెమికల్స్, క్రాపకట్ రోడ్, కోయంబత్తూరుకు వ్రాయండి.

దక్షిణ భారత పశుగణాభివృద్ధి సభ

మంత్రి చంద్రమౌళిగారి ప్రారంభోత్సవం

చెన్నపట్నం, సెప్టెంబరు 17. దక్షిణ ఇండియా జీవకారుణ్య సంఘము యాజమాన్యమున యీవారి ఉదయం సౌందర్య మహాలులో దక్షిణఇండియా పశుగణ శ్రేయోభివృద్ధి సభా దేశం దేవాన్ సనియర్ శ్రీమతి రాజకుమారి ప్రభావతి రాజిగారు అధ్యక్షతను ప్రారంభమైనది. పలుచోట్లనుండి ప్రతినిధులు మహాసభకు హాజరైరి.

ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. వెంకట్రామన్‌గారు అధ్యక్షురాలు శ్రీమతి ప్రభావతిరాజిగారికి, సభాప్రారంభకులు మంత్రి శ్రీ కే చంద్రమౌళిగారికి యితర ప్రతినిధులకు స్వాగతము తెలుపుచు దేశంలో పశుసంపద యేవిధముగా క్షీణించియున్నదనే సంగతి, పశు సంపదాభివృద్ధి ఆహారోత్పత్తికి ఎంత అవసరమనే విషయము వివరించిరి ప్రజల ఆరోగ్యము పశువులూపగే పాలమీద విశేషముగా ఆధారపడుచున్నది. బిడ్డలకు తల్లులకు రోగులకు ముసలివారికి పాలు చాలా అవసరము గనుక పాలపల్లయి అభివృద్ధి చేయుటకు పశుగణమును రక్షించి మంచి రకాల పాడిపసల వృద్ధికి తెచ్చుట పశుదేశములో ప్రయత్నము జరుగవలసియున్నది. ఈ పశుగణము రక్షింపబడకపోయినయెడల వ్యయపాయోత్పత్తికి ప్రజారోగ్యాభివృద్ధికి సయితం తప్పక భంగము కలుగును. పశువులకు తగినంత గ్రాసము దేశములో లేకున్నది. గావున ప్రయోజనము మీరిన పశువులను చంపివేయవచ్చునని కొందరుఅభిప్రాయము తెలుపుచున్నారు. ఈలాంటి పశువులను చంపుట యేమాత్రం తగదనిని. వాటికి ప్రత్యేకముగా శాలలేర్పరచి పశుగణము నశించకుండా రక్షించే పని అవశ్యకముగా జరుగవలెను. పశువుల మేతకు ఇప్పట్లో యెక్కడా గ్రాసక్షేత్రములు లేకున్నవి. పశువులు స్వయం విహారం పశువులకు బాగా మేయుటకు, మంచి క్షేత్రములు బీడుప్రదేశము ప్రతిగ్రామంలో లేకపోవడంవల్లనే పశుగణము రాను రాను క్షీణించి పోవుచున్నదనియు పశురక్షణకు ముఖ్యముగా గ్రాసక్షేత్రములుండుట అవసరమనియు నుడివిరి పశుగణముల అభివృద్ధికి తను చర్యలుకూడా తీసుకొనుట అవసరమనిరి.

మంత్రి చంద్రమౌళిగారి ప్రారంభోపన్యాసం

స్థానికశాఖామాత్యుడు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు మహాసభప్రారంభోత్సవము జరుపుతూ యిట్లనిరి.

ప్రాచీనకాలమునుండి మనదేశములో పశుసంపదకు విశేష ప్రాముఖ్యము నివ్వబడియున్నది మనజాతి ఆరోగ్యము ఆహారము కూడా పశుగణముమీద ఆధారపడియున్నది. అధికాహారోత్పత్తికికూడ పశువులు చాలా అవసరము. పశువుల వ్యవసాయమునకు ఉపయోగపడడమేగాక వాటిపేడ ఎరువుగా ఉపయోగపడును. భూమికి కృత్రిమయెరువు లెంత వేసినను పశువులయెరువు వేయకపోతే యేమాత్రం ప్రయోజనంలేదు. అందువల్ల పశుగణమును రక్షించుట చాలా అవసరమైనది. ప్రయోజనముమీరిన పశువులను వధించుట మహాపాపాటు. అవి కూడా ఎరువునిచ్చి సహాయపడగలవు. పశుగణము క్షీణింపకుండా రక్షించుట ప్రభుత్వానికి కార్యముగా నెంచవలెను.

పశువులను రక్షించితేనే మనకు మంచి పాడిదొరికి ఆరోగ్యకరమైనపాలు, నెయ్యి మొదలైన ఆహారపదార్థములు చేకూరును మనబీడులో ప్రజలు విదేశీయుడబ్బాపాల మీద ఆధారపడుచుండుట విచారకరమైన పరిస్థితి. డెల్టాజిల్లాలో గ్రామకంఠాలు ఎక్కడా లేకున్నవి ప్రతి అంగుళస్థలములోనూ వ్యవసాయము సాగుచున్నది ఈ కారణంచేత పశువులమేతకు తగిన అవకాశములేక పశువులకు గ్రాసముదొరకుట దుర్లభముగానున్నది ప్రభుత్వము యీ పరిస్థితినిగమనించే అక్రమముగా ఆక్రమింపబడిన గ్రామకంఠాలన్నిటిని తిరిగి వశపరుచుకొని అట్టి స్థలాలను పశువుల మేతకై వదలి వేయవలసియున్నది. మనకు పాడిపశువులేగాక పొలాలుదున్నగలు ఎద్దులుకూడా కావలెను సమృద్ధిగా పాడి లభించుటకు పశుసంపద బాగా అభివృద్ధిచేసి వాటికి రక్షణకు మేతకు కావలసిన పనులు బాగా సాగవలసి యున్నది. పాలపల్లయి అభివృద్ధి గావించి ప్రజలకు పంచుటకు అక్కడక్కడ పాల సహకార సంఘాలు స్థాపింపబడుచున్నవి. ఇట్టి సంఘాలకు ప్రభుత్వము విశేషముగా గ్రాంటు యిస్తున్నది. ప్రైవేటు సంస్థలకు కూడా అట్టి గ్రాంటు నివ్వబడును. ఆవు తల్లి వంటిదని విశ్వాసము భారతీయులకున్నది. అట్టి గోమాతను వధించుట మహాపరాధము మన నిత్యజీవితమునకు చాలా ఉపయుక్తమైన జీవములైన పశువులను వధించుటయే మాత్రం తగదు పశువధ నిషేధించే శాసన మొకదానిని చేయవలెననికూడా మదరాసు ప్రభుత్వము ఆలోచించుచున్నదని తెలుపుచూ సభను ప్రారంభించే అవకాశము తనకు కలుగజేసినందుకు ఆహ్వాన సంఘమువారికి వందనములు తెలిపిరి.

అధ్యక్షోపన్యాసము

దేవాన్ సనియరి రాజకుమారి ప్రభావతిరాజిగారుమహాసభకుఅధ్యక్షతవహిస్తూ దేశములో పశుగణమునకు అనాదిగా నొకబడుచున్న ప్రాధాన్యమును వివరించి ప్రజారోగ్యము, జీవనముకూడా పశుగణముమీద ఆధారపడియున్నదనియు, పశుగణము దేశములో క్షీణించి నశించిపోవుట భారతజాతికి మహానిష్కర్షమైన పరిస్థితి యగునని రి.

ప్రయోజనములేని పశువులు చంపవచ్చునని కొందరు తెలిపిన అభిప్రాయము చాలాతప్పని ఆవు ఉపకారి అన్నవాత్రి అయియున్న కారణమున పశుసంరక్షణ హిందూధర్మము ప్రకారము అతిముఖ్యమైన కార్యమనిరి. గోసంరక్షణ కార్యము సాగించుచున్న సంస్థలు పశుగణ శ్రేయోభివృద్ధికి అవసరమైన ప్రణాళికను తయారు చేసి ఆ వ్యవహారములను సాగించుటకు చక్కర్లను నెలకొల్పి పనులను స్వయం సహాయ్యముతో సాధ్యమైనంతవరకు సాగించుటకు ప్రయత్నించవలెననియు ప్రభుత్వముకూడా అపుడు సహాయ్యపడుటకు తనుఅస్పదయోర్పడునని విన్నవించిరి

అనంతరం కార్యదర్శి కేంద్రప్రభుత్వ ఆహారమంత్రి శ్రీ దౌలత్‌రామ్, మదరాసు గవర్నరు, ప్రధాని, ఆహారమంత్రి, ఆర్థికమంత్రి, గృహనిర్మాణమంత్రి, మైసూరు ప్రధానమంత్రి మున్నగువారి నుండిసమావేశవిజయమునుశోరుచూ పంపిన సందేశములను చదివిరి.

వ్యవసాయమంత్రి ప్రసంగం

"భారతదేశమున పశుసంపద సమృద్ధిగా ఉన్నది. విగ్రహం, పుష్టి, ఫలసాయములో అది వెనకపడియున్నది సంఖ్యపెద్దదై, ప్రయోజనము అధికంగా లేకపోవుటవల్ల లాభములేదు. అట్టి పశువులవల్ల కట్టి 'నైవేద్యనష్టే' తిండిలేక, కనిపించినదల్లా మేస్తూతిరిగే పశుగణం ఈదేశంలో కండ్లకు కనిపించడం సామాన్యదృశ్యం. గోబ్రాహ్మణ్యేభ్యః శుభమస్తు నిత్యం' అనే భారతదేశంలోకన్న గోవును పూజించని దేశాలలోనే పశువులు మంచి బలిష్టంగా ఉంటూఉండటం ఆశ్చర్యకరం" అని మద్రాసుప్రభుత్వ వ్యవసాయమంత్రి ఎ. బి. పెట్టిగారు నేటి మధ్యాహ్నం సౌందర్యమహాలులో పశుగణాభివృద్ధి సంఘ ఆధ్వర్యమున జరిగినసభలో మాట్లాడుచూ తెలిపిరి

శ్రీ పెట్టిగారు తమ ప్రసంగమున ఇటుల తెలిపిరి :- వ్యవసాయమే ప్రబుద్ధ తెరవైన ఈ భారతవర్షమున పశుసంరక్షణ ప్రధానకర్తవ్యము. దుక్కిటి, పాడికి కూడా పశుగణం అత్యవసరం. పాడికి, పంటకు పశువులు కళకళలాడుతూ ఉండవలెను ప్రజలు దృఢకాయులై, బలిష్ఠులై ఉండుటకు క్షీరము సమృద్ధిగా ఉత్పత్తియై వినియోగము కావలెను చూడి ఆవులను, పాడి ఆవులను సమంగా కాపాడవలెను. పట్టిపోయిన ఆవులను లర్లత్యాగము చేయరాదు. దూడలను తల్లులనుగూడా శ్రద్ధగా కాపాడవలెను. కాంబాకంలోను, గోవుల రక్షణశాలను ప్రభుత్వమువారు నడుపుచున్నారు. చెన్నపట్నంలో దూడలను జాగ్రత్తగా పెంచిన వారికి ద్రవ్యసహాయము చేయుచున్నారు. అంబోతుల బలమునుబట్టి వాణ్యమైన పశుగణాభివృద్ధి ఆధారపడియుండును. హోనూరులోను, లాంలోను మంచి అబోతులు ఉన్నవి.

ప్రభుత్వ పశుక్షేత్రములలో అరబోతులను పెంచుచున్నారు. పశుప్రణాళిక క్రింద 1,100 అబోతులను పెంచుచున్నారు. కంగాయం, హల్లికర్, ఒంగోలు పశువులు ఈ రాష్ట్రములో వృద్ధియగుచున్నవి. పశుగణాభివృద్ధి పెంపకము విషయములగూర్చి, మీ సంఘము ప్రచారము సాగించుట కొక కమిటీ ఏర్పరచి పని నిర్వహిస్తే మీరు పశుసంపాదన వృద్ధికై ఆమోఘమైన కృషిచేసిన వారగుదురు

తిమ్మాపురంలో పోస్టాఫీసు స్థాపన

తిమ్మాపురం, సెప్టెంబరు 17: ఈ గ్రామంలో యీనెల 14 న నూతనంగా పోస్టాఫీసు స్థాపించబడింది. జిల్లా తపాలాశాఖ ఇన్‌స్పెక్టరు మురిరెడ్డిగారు పోస్టాఫీసు ప్రారంభోత్సవం జరిపారు.

నిజాం కమ్యూనిస్టు అరెస్టు

నిడుబ్రోలు, సెప్టెంబర్ 17. నిజాం యిలాకా బ్రాహ్మణపల్లికి చెందిన ప్రముఖ కమ్యూనిస్టు నల్లమలగోపయ్య అనువానిని వరంగల్లు నుండి వచ్చిన స్పెషల్ దూటీ పోలీసు సబ్ఇన్‌స్పెక్టరు కె విశ్వనాథంగారు, చెర్కుపల్లి పోలీసుల సహాయంతో 13 వ తేదీన చందోలు వద్ద అరెస్టు చేసి వరంగల్లు తీసుకొని వెళ్లారు ఇతడు గత 1 1/2 సంవత్సరాల నుండి పోలీసులకు చిక్కకుండా పరారీలో నున్నాడట.

(స్వ వి)

ఆంధ్ర ఆస్థాన కవి సమ్మానోత్సవాలు

కవివార్ధన్యాభినందన సభవివరాలు

శ్రీ చెళ్లపిల్ల వేంకటశాస్త్రి ప్రశంసలు

విజయవాడ, సెప్టెంబరు 17 ఆంధ్ర కవి మూర్ధన్యాభినందన సభను ప్రారంభించుచు ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారిట్లు పెప్పిరి

వైజ్ఞానిక సంఘాలు ప్రపంచమంతటా స్థాపించబడి పరిపోషించబడుచున్నవి. విజ్ఞానము అంటే సాగుబడి అని అర్థము భూమినుండి సాగుబడి ఎల్లా వృద్ధిఅవుతుందో ఆ మట్టిలుంటే పుట్టినవారము గనుక సాగుబడివలనే వృద్ధి కావలెను అనేకమందికవులు, కటకులు, గాయకులు వుండగా నన్ను ఈ సభను ప్రారంభించమనటం జరిగింది నేను ప్రతిసభకు ఎందుకువస్తానంటే సభలలో పాల్గొని నేర్చుకొనేందుకు వస్తూవుంటాను. నేను ఆంధ్ర విశ్వ విద్యాలయమునకు వెళ్లినప్పుడు విశ్వ విద్యాలయములు గ్రామములలో వుండాలని అన్నాను. అప్పుడు శ్రీ రామలింగారెడ్డి నన్ను పురా వస్తువులలో వుండతగ్గ మనిషి అని అన్నారు.

మహాత్మాగాంధీ మనజాతి ఉద్ధరణకు మహాప్రయత్నం చేశారు. మహాత్మా గాంధీకి మించి విజ్ఞానం ఇచ్చేవారు సభాధ్యక్షతలో సభవిమ్యతి అని అన్నారు.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి

కవి మూర్ధన్యాభినందన సభకు అధ్యక్షతవహించిన శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఇట్లు చెప్పిరి ఈ సమయమున ఈ మహాపట్టణములో పరలోకమున కేగిన తిరుపతిశాస్త్రిగారు మాతృ సమానులు వారిభార్య వారికిరుప్రక్కల వున్నట్లుగ కనిపించింది. పరలోకప్రాప్తిచెందిన ఆంధ్రకవులను, మహామహులను స్మరించుచు వారందరు శ్రీ వేంకటశాస్త్రిగారిని ఆశీర్వదించెదరుగాక. అనిరి. వేంకటశాస్త్రిగారు ఆంధ్రకవితా స్థానమునకు బెజవాడను కేంద్రముగ చేయుటకు నిర్ధమనం పెట్టినారా అన్నట్లు బెజవాడ వచ్చిరి. ఏవాడో కవితాప్రేమమునకు నిర్గమనం శాస్త్రి పెట్టిరే నేడు మన ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా, (ఇద్దరు తల్లుల బిడ్డ) ద్రవిడ, ఆంధ్ర బిడ్డ (ఆంధ్రరాష్ట్ర) మునకు బెజవాడ ప్రధాన పట్టణమును నిగ్గమనంగా పెట్టారు. ఆంధ్ర, ద్రవిడులు విడిపోవుటకు వీలులేదు వీరు పడుగు పేకలాంటి జీవితముగలవారు. అందువలన మదరాసు కేంద్రపాలిత ప్రాంతముగా వుండాలని అన్నారు. (హర్షము) ప్రకాశంగారికి గాంధీగారియెడల భక్తివుంటే, కుమారస్వామిగారు ఆంధ్రాభిమానము ద్రవిడ ప్రేమమూర్తీభవించియుంటే గాంధీగారు సూచించినట్లు సమాధానపడగలరని ఆశించుచున్నాను. డాక్టరు రెడ్డిగారు శాస్త్రిగారిని శ్రీశాస్త్రునితో పోల్చిరి ఎంతో సమంజసము. ఆయనదిశేషుడీప్రజ్ఞ ఆయనతో పోల్చదగినవారు నేడు ఒక్క శాస్త్రిగారు మాత్రమే వెంకటశాస్త్రిగారినిసరించి వారి కవిత్వము సరించి ఎంతైనా చెప్పవచ్చును అని అన్నారు.

మనకు సంవత్సరాల తరబడిగా ఏర్పడిన భాషాదాస్యము, రాజకీయదాస్యం సర్వజిత్ సంవత్సరముతో పోయి భారతదేశం మనకు వచ్చినది. వారికి భగవంతుడు ఆయురారోగ్యము ప్రసాదించుగాక యని శ్రీ కాళీ కృష్ణమాచార్యులుగారు చెప్పిరి.

తరువాత శ్రీ హరి జాగభూషణంగారు రచించిన ద్వాదశమంజరి శ్లోకములను మదరాసు విశ్వవిద్యాలయ తెలుగు ప్రధానోధ్యాపకులు శ్రీ నిడదవోలు వెంకటరావుగారు చదివిరి

శ్రీ కళాప్రపూర్ణ చిలుకూరి నారాయణరావుగారు మాట్లాడుచు ఆస్థానకవి నిర్ణయసంఘములో నేను ఒక సభ్యుడుగ వుండి శ్రీ చె. వెం శాస్త్రిగారికి ఈ పదవి లభించుటకు సాధనమైనందుకు ఎంతయో సంతోషపడుచున్నాను అని అన్నారు.

శ్రీ స్వామి శివశంకరులు శ్రీ శాస్త్రిగారిని అభినందించుచు వారి కవిత్వము ప్రజారంజకమైనదనిరి. కావ్య కిరీటము నకు ఏర్పడిన బంధనములను పడలించిరి. శాస్త్రిగారు సామాన్యజనమునుండి నాయకానాయికా పాత్రలను సృష్టించి కవిత్వము చేసిరి.

శ్రీ గడియారం వెంకటశాస్త్రిగారు మాట్లాడుచు ఆస్థానకవి కవితాసుధాన్ని ఆకళింపతకు ముఖతకి చెప్పటం కష్టము, వారిని ఆస్థానకవిగ ఎన్నుకొన్నందుకు ప్రజా ప్రభుత్వమునుకూడ అభినందించవలసి యున్నదనిరి.

కృష్ణశాస్త్రి (దేవులపల్లి)

కాటూరి వెంకటేశ్వరరావుగారు పని తొందరలలోవున్నారు కనుక వారు చెప్పవలసినమాటలు చెప్పవలసివచ్చింది. ఎన్నో వందల మంది, పద్యాలు చదువుతూమని వచ్చారు. అనేకమంది అభినందన పత్రాలు, కానుకలు తీసుకొనవచ్చారు ఆన్నీ వినిపించకుండా పంపించడం సమంజసంకాదు. ఈ రెండు రోజులు సాహిత్యోత్సవం- నాయకుడు వెంకటేశ్వర శాస్త్రి ఈ రెండు రోజులూ పద్యాలల జడుపుకుంటూ, ఇన్నివందల గొంతుకల్లు విడగొట్టినవారు వెంకటశాస్త్రిగారని సంతోషిస్తూ, ఈ ఉత్సవంజరుపుకుందాం.

మద్రాసు ప్రభుత్వము ఈ ఆస్థానకవి పట్టంయిచ్చినారు గనుక ఈ ఉత్సవం పెడదామని మేము అనుకోలేదు. వెంకటశాస్త్రిగారి వేలకొలది శిష్యులు దేశంలో అన్నిచోట్లఉన్నారు. కాని వారు వారిని పితృపాదులుగా తలంచుకొంటున్నారు. అందుచేత ఈలాంటి ఉత్సవం జరపాలని మేము, వెనుక భారతికవి ఉత్సవంతమిళులు బ్రహ్మాండంగా జరిపినపుడు కలిగించింది అప్పటికికూడా దేశంలో, విదేశంలో, భారత కవులైన 'రవీంద్ర, భారతి' వంటివారు అని వ్రాయడం ప్రారంభమైనది. అలాంటప్పుడు ఆ దేశియ కవుల పట్టికలో 'భారతీ, రవీంద్ర, వేంకటేశ్వర మొదలగు మహాకవులుఅని ఎన్నడు వ్రాయబడుతుందా అని అనుకునేవాళ్ళం. అందువల్ల మేమీ ఉత్సవం జరపదలచినపుడు, ఎక్కడకైనా వెళ్ళిరావుకు, అనేకమంది డబ్బుయిస్తే గౌరవమనిఅనికూడా అన్న వాళ్లుకూడా లేకపోలేదు. ఈ రోజులనూ, వారు కలంపట్టి పది పద్యములు వ్రాయని రోజులు గుర్తినంఅంటారు. మావంటివారు ఒకపద్యంవ్రాసి, 8 రోజులు విశ్రాంతి తీసుకుంటే వారు, ఆశవనార్థం బుదయించితిన్, కవనముచే మృత్యువును జయించితిన్, బుజ జయించుతుందానిచే" అన్న మహామహుడు. అందువల్ల ఈ మహోత్సవము చేద్దామనుకున్నాము. మద్రాసు ప్రభుత్వంవారు ఈ పట్టాయిచ్చారు. తీసినన్నదిగాని, అందుకనం ఈ ఉత్సవం ఘనంగలేదు. వారు ఎప్పటికప్పుడు కాలంలో కదలివచ్చే మహాకవి. వారంతివారు గల శిష్యులనేకులు గలవారు, అతి ఆధునిక అభిప్రాయాలు గలవారు. రాజబంధువులను, రాజమిత్రులను అన్నవారు ఈమధ్య వ్రాసిన పద్యాలలో "ప్రజలేశాసకుల్" అని వ్రాసిన నవ్య భావములు కలవారు.

తిరుపతి వేంకటకవులపేర ఆంధ్ర విశ్వవిద్యాలయములో ఎండోమెంటుగ ఇవ్వవలెనని సంకల్పముతో రు 15 వేల రూపాయలు వసూలుచేయవలసి యున్నది.అందు మింజూరులే 7 వేల రూపాయలు వచ్చినవి మగతాసామ్ బిరాళములు ఇవ్వవలసి వుంది శ్రీ అప్పుజేవరు, కాళేశ్వరరావు గారు ప్రకటించిరి. సదరు మొత్తమునకు చెక్కు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ రామలింగారెడ్డిగారికి అందజేయబడుతుందనికూడా కాళేశ్వరరావుగారు ప్రకటించిరి

వివిధ సంస్థల స్వాగతపత్రాల సమర్పణ

శ్రీ తెలికిచర్ల వెంకటరత్నంగారు ఈ క్రింది సాహిత్యసంస్థల తరపున శ్రీశాస్త్రిగారికి వెండిపళ్ళెము నొకదానిని బహూకరించిరి. 1. తెలుగుభాషా సమితి మదరాసు, 2. ఆంధ్రనాటక కళాపరిషత్తు, 3 కళాపీఠము, 4 ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘము, 5 నవ్యసాహిత్య పరిషత్తు, 6 సాహితీసమితి, తెనాలి, 7, ఆంధ్రసారస్వత పరిషత్తు హైదరాబాదు, 8. సాహిత్యమండలి, ఏలూరు.

హైదరాబాదు సారస్వత పరిషత్తువారు ప్రత్యేకముగా వెండికమలము నొకదాని నిస్తే, గౌతమీ విద్యాపీఠము, రాజమహేంద్రవరంవారు వెండిపీఠము నొకదానిని బహూకరించారు.

శ్రీ శాస్త్రిగారికి క్రింది సంస్థలవారు స్వాగతపత్రముల సమర్పించిరి. స్వాతంత్ర్య యోధుల సంఘం, విజయవాడ, సాహితీసమితి, తెనాలి, యువజనానంద సంఘం, కాకినాడ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం, గౌతమీ విద్యాపీఠం, హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు పీఠికాపుర మహారాజా కళాశాల విద్యార్థులసంఘం, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుడివాడ పురపాలకసంఘము, ఆంధ్ర విశ్వభారతి, హైదరాబాదు, సంస్కృతాస్థానకవి, శ్రీ కా. ఆర్. కృష్ణమూర్తి శాస్త్రి, ఆంధ్రనాటక కళాపరిషత్తు, ఢిల్లీ ఆంధ్రసంఘం, కాకినాడ ఆంధ్రపాలిటెక్నిక్ విద్యార్థుల సంఘం.

కృతిసమర్పణ

శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు "మాధురీ దర్శనము" అను పుస్తకమును శ్రీ వేంకటశాస్త్రికి కృతి ఇచ్చిరి.

తరువాత జమ్మలమడుగు సంస్థాన గౌరవ ఆస్థానకవి పండిత శ్రీ పెన్నేటి సోమనారాయణరాజుగారు ప్రధాన మంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామిరాజా గారికి వారు రచించిన "ఆరాధన" అను పుస్తకము కృతి ఇచ్చిరి

శ్రీ కోట సుందరరామ శర్మగారు బీహారీ లాల్ హిందీలో వ్రాసిన ఉద్గ్రంథము "సతసయి" అనే గ్రంథము అనువాదమును శ్రీ వెంకటశాస్త్రిగారికి కృతి సమర్పించిరి.

శ్రీ మోచర్ల రామకృష్ణయ్య (సెలూన్ పద్యకవి) తుమ్మల సీతారామమూర్తి, కాంచనపల్లి కవికాంబ (విద్వాన్) తిరుపతి శాస్త్రిగారి కుమారుడు వెంకటావధాని, అన్నగారి కుమారుడు వెంకటావధాని, పిసిపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, దీపాల పిచ్చయ్యశాస్త్రిగార్లు శ్రీ వెంకటశాస్త్రిగారిని ప్రశంసించుచు పద్యములు చదివిరి

తరువాత కవిపామ్రూట్ విశ్వనాథ సత్యనారాయణగారు ఆస్థానకవి కళావధాని చెళ్లపిల్ల వెంకటశాస్త్రిగారు ప్రత్యభినందనముగ వ్రాసిన పద్యములను చదివిరి.

ఈ పద్యములు నిన్న పత్రికలో ప్రకటింపబడినవి.

నటబహుకృతి

శ్రీ చెళ్లపిల్ల వెంకటశాస్త్రిగారి సన్మానసభల సందర్భమున సన్మాన సంఘమువారిచే నడుపబడిన నాటకపోటీలలో "పాండవోద్యోగ విజయము" నాటకమును ప్రదర్శించిన నటకులకు నటరాజ విగ్రహములు బహూకరించబడెను ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు బహుమతులను పంచిరి కృష్ణపాత్ర ధరించిన పిసిపాటి నరసింహమూర్తి, దుర్యోధన పాత్ర శ్రీ ఘంటిపాళ సీతారామశాస్త్రి, ధర్మరాజు పాత్ర ధరించిన ముప్పవరపు భీమారావు కర్ణుడు-సవరం వీరాస్వామినాయుడు అశ్వత్థామ పాత్ర ధరించిన మందపాటి రామలింగేశ్వరరావుగారికి నటరాజ ప్రతిమలు ఇచ్చిరి. గుంటూరులోని స్టార్ థియేటర్‌కు రు. 250 బహూకరించిరి.

సేటిమధ్యాహ్నం మరల సభ ప్రారంభమైనపుడు శ్రీ మోటూరి సత్యనారాయణగారు తెలుగుభాషాసమితి విషయమై ఈ క్రిందివిధంగా ప్రసంగించారు.

శ్రీ మోటూరి సత్యనారాయణగారు

ఏ భాషకైనా విజ్ఞానసర్వస్వం అవసరాన్నిగురించి ఉపన్యసిస్తూ ఇలా అన్నారు. ముందు అని నాలింగంగెట్టిగారి ఉద్యమాన్ని తమిళదేశంలో ప్రారంభించి 2 లక్షలు వసూలుచేశారు. తరువాత ఈ లాంటి సర్వస్వాన్ని తెలుగుభాషలో కూడా వేయాలనే అభిప్రాయంకలగడం వల్ల మద్రాసులో కొందరు ప్రముఖులు సమావేశమై ఈ సమితిని తెలుగుభాషా సమితి అనే పేరుతో ఒకసంస్థనిర్మించారు. దీనికి శ్రీ గోపాలరెడ్డిగారధ్యక్షులు. శ్రీ ఆర్. బి. కామకృష్ణంరాజు, విజయనగరం మహారాజాగార్లుపాధ్యక్షులుగా ఏర్పడ్డారు ఈ సమితి ముఖ్యాశయం. విజ్ఞాన సర్వస్వాన్ని ప్రకటించడమే. దీన్ని ప్రకటించేప్రయత్నం చురుకుగాజరుగుతోంది మొత్తం 12 సంపుటాలుగా ప్రకటించాలన్నీ, దీనికి 12 లక్షలు ఖర్చుచేయాలనీ 5 ఏండ్లలో దీనిని పూర్తి చేయాలనీ ఆశయం శ్రీ గిడుగు సీతాపతిరావు వసంతరావు, వెంకటరావుగార్లు దానివిషయమై పనిచేస్తున్నారు. 5 ఏండ్లలో పూర్తి సర్వస్వం అందింపగల మనుకుంటున్నారు. కేంద్రప్రభుత్వంనుండి సహాయంరానున్నది కనుక ఆంధ్రులందరీ యుద్యమానికి సహాయము చేయవలెననినోరారు.

అనంతరం ఏలూరు సాహిత్యమండలి తరపున, మండలి అధ్యక్షులు శ్రీబుద్ధిరాజా రాజభూషణరావుగారు శ్రీ వెంకటశాస్త్రిగారికి సన్మానపత్రము, శాలువ రు. 58/-లు సమర్పించి, శ్రీ శాస్త్రిగారి పేరిట ఆంధ్ర విశ్వవిద్యాలయమందు ఏర్పరుచబోవు స్వర్ణపతకమునకు రు. 500/- నిధి శ్రీ రామలింగారెడ్డిగారికి సమర్పించిరి.

చిత్రకళాప్రదర్శనం

విజయవాడ, సెప్టెంబరు 17 శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి సన్మాన సభల సందర్భంలో ఏర్పాటుచేయబడిన చిత్రకళా ప్రదర్శనం, యిదివరకాంధ్రదేశంలో జరిగిన అన్ని చిత్రకళా ప్రదర్శనాలకన్నా విశిష్టమైనదీ, సమగ్రమైనదీ అనడంలో సందేహంలేదు, చిత్రకళా ప్రదర్శన నిర్వాహకులు చాలాశ్రమించి ఆంధ్రదేశంలోని పలువురు ఆధునిక చిత్రకారులు రచించిన చిత్రములను రప్పించి ప్రదర్శించుటయే గాక, కావ్యేటినగ సంస్థానమందలి, ప్రాచీన చిత్రరాజములనుకూడ రప్పించి, ప్రాచీనాంధ్రచిత్రకళను ఆంధ్రప్రజల నేత్రపర్వంగా జూపించినారు ఈ ప్రాచీన చిత్రాలన్నీ మద్రాసు కాన్సిలు అధ్యక్షుడు శ్రీ ఆర్. బి రామకృష్ణంరాజుగారిచే సేకరింపబడినవి ప్రదర్శనంలో మొత్తం సుమారు 200 చిత్రపటాలు ప్రదర్శింపబడ్డాయి కొందరి చిత్రకారుల శిల్పములు కూడా ప్రదర్శింపబడినవి శ్రీయుతులు కాకా రా మోహనశాస్త్రి అడవిబాపిరాజు, సుర్ర మల్లయ్య ఏ. జి. ఎం. సోమసుందర్, బి. వి. భగీరథి, బత్తినందం, సి హెచ్. వి చలపతిరావు, పి రాజసింహం, వి పుల్లేశ్వర్, వి వెంకట్రావు, డి సత్యవాణి, పి లక్ష్మీకేవి, టి. కేశవరావు, జి వెంకటేశ్వరరావు, ఎ. సుదర్శనం కె శివప్రసాద్, ఎం గోఖలే, కె బంబు, టి వరదరాజులు నాయుడు, శ్రీమతి ఆర్. వి ఇందిరా త్యాగీశులు, ప్రేమకుమారి, బాలగోపాల్, కస్లాంశేరస, ఆర్ వి. చిన్నారావు, ఏ పైరాజు, కె. శేషగిరిరావు గార్లు ముగ్గురువారి చిత్రములు ప్రదర్శించబడినవి.

ప్రదర్శన నిర్వహణకు బాధ్యులైన శ్రీఅడవి బాపిరాజు, తాండవకృష్ణగార్లు కృతకృత్యులైరని చెప్పవచ్చును. స్వ వి.

రావు లింగారెడ్డిగార్కి పౌరసన్మానం

ఆంధ్రవిశ్వకళాపరిషత్తును కనిపెట్టి ఉంటానని హామీ

విజయవాడ, సెప్టెంబరు 17 ఈ సాయంకాలం సన్మానసభల వేదికపై విజయవాడ పురపాలకసంఘం తరపున అధ్యక్షుడు శ్రీ టి వి ఎస్. చలపతిరావుగారు, సర్ కట్టమంచి రామలింగారెడ్డిగార్కి పౌరస్వాగతం పలికిన పమర్పించారు.

విజయవాడ పురపాలకసంఘ సన్మానానికి, జవాబిస్తూ శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగా రీవిధంగా పలికారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం మొదటలో స్థాపింపబడినపుడు విజయవాడనే దాని ముఖ్యకేంద్రంకింద శాసనంలో ఏర్పర్చాము ఆసందర్భంలో 1928 లో నేనీవూరు వచ్చినపుడు విజయవాడ పురపాలకసంఘంవారు నాకు స్వాగతం యిస్తూ విశ్వవిద్యాలయం శాశ్వతంగా ఈవూరుండే ఉండేటట్లుచేయవలసిందనికోరారు. కాని అనేక కారణాలవల్ల విశ్వవిద్యాలయం విశాఖపట్టణం వెళ్లవలసినదికి ఆనాటి నుండీ ప్రజాదరణవల్లా, ప్రభుత్వ సహాయం వలనా, శ్రీ విక్రమదేవవర్మమహారాజావారి చేదోడువల్ల విశ్వవిద్యాలయం ఆరోజుకారోజుకు ప్రవర్ధమానంగా జరుగుతోంది. ఈ విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధనా విషయములు మనదేశంలోనే గాక, విదేశములన్నింటియందూకూడ మనదేశానికి ప్రఖ్యాతిని తీసికొనివచ్చినది ఆంధ్ర విశ్వవిద్యాలయము ఒక మ్యూజియమ్ పబ్లిక్ సంస్థకాని, ఒక ఆంధ్రసంస్థకాని, కాదు. అది యావద్భారతదేశానికి కీర్తి తెచ్చే మాత నేను మైసూరు వెళ్లుటవల్ల ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు నష్టముకల్గుతుందన్నమాట కల్ల ఇచ్చటనుండి, నేను యితర యూనివర్సిటీ మాతలను పూజించి యున్నట్లే, మైసూరునుండి ఆంధ్ర విశ్వవిద్యాలయ మాతను పూజిస్తూనేఉంటాను స్థలాంతరం పొందుటవలన, నాభావాలలో అంతరం పొందజాలదు నే నిల్ల పుడమీయూనివర్సిటీకి నా కైంకర్యం చేస్తూనే ఉంటాను ఇక మంత్రిత్వం నాకు ప్రాప్తించాలని మీరు కోరినది. కళ్ళలు కోరవలసిన కోరిక గాని మిత్రులు కోరవలసినది గాదు. పదవీ వ్యామోహంవల్ల చెడుచేసే గాని, మంచి కలగజాలదు. ప్రతివాడూ తమన్న పదవిలో బాగుగా పని చేయ ప్రయత్నిస్తే చాలు- అదికాక పదవులకు ప్రాకులాడితే ఏం జరుగుతుందో మీకే తెలియును.

ఆంధ్రయూనివర్సిటీని తరుణంలో నేను వదలిపోవడమే మంచిదని. అలాగాక, అది నిర్వహిస్తూ నేను హంతకుడనై చనిపోతే, ఏమవుతుందో ఆలోచించండి నేను మైసూరులో యుండి, ఇచట కార్యనిర్వహణ చేసేవారికి వలసిన సహాయం చేస్తుంటే కార్య నిర్వహణ బాగా జరుగుతుంది కదా? నేను విడచి పోవుచున్నాను గాని వీడి పోవడంలేదను విషయం గుర్తుంచుకొండి అన్నారు.

ద్వారం వెంకటస్వామ

గుంటూరికి ఏ. బి. షెట్టిగారి రాక

గుంటూరు, సెప్టెం 14 మద్రాసు వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ. బి. షెట్టిగారు నిన్న యిక్కడకు వచ్చి ప్రముఖ డా॥ పి వీరయ్య చౌదరిగారి ఆస్పత్రి దర్శించారు. చౌదరి గారు మంత్రిగారికి స్వాగత మొసంగి ఆస్పత్రిలోని వివిధ భాగాలను చూపించారు. కాన్సర్ చికిత్స కొరకు దాదాపు లక్ష రూపాయల ఖర్చు తో యిటీవల ఏర్పాటు చేయబడిన సౌకర్యాలను పరిశీలించి, గుంటూరులో యిటువంటి సౌకర్యాలను ఏర్పాటుచేసి, వాటిని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచినందుకు చౌదరి గారిని ప్రశంసించారు

— ఉదయమున మంత్రి గారు పశు వైద్య శాలను, లాల్ పురం వద్ద నున్న సిగరెట్ పొగాకు పరిశోధన కేంద్రమును, గుంటూరు వ్యవసాయ శాఖాధికారి కార్యాలయమును ఎం వద్ద నున్న పశు పోషణాభివృద్ధి పరిశోధక కేంద్రమును దర్శించారు వ్యవసాయ శాఖాధికారి కార్యాలయం వద్ద మంత్రిగారు వ్యవసాయ పరికరాల, విత్తనాల పంపిణీనిగురించి అడిగి తెలుసుకొన్నారు. 800 టన్నుల రసాయనిక ఎరువులు పంపకం చేయబడినాయనీ, పంపకం యయ్యటానికి యింకా 100 టన్నులు సిద్ధంగా ఉన్నాయనీ, 50 టన్నుల మంచి రకం విత్తనాలు కూడ పంపకం యయ్యబడినాయనీ, వ్యవసాయ శాఖాధికారి కి రామచంద్ర రావుగారు తెలియజేశారు.

పేరొందిన హోటల్సు

హై గ్రౌండ్ హోటల్ (యూరోపియన్ మేనేజిమెంటు) 5, క్రిసెంట్ రోడ్డు, బెంగుళూరు, హోటల్ బృందావన్, (బ్రాహ్మణుల మేనేజిమెంటు) రేస్‌కోర్సు రోడ్డు, బెంగుళూరు, శాస్త్రి హోటల్ అండ్ రెస్టారెంటు, చిక్ పేట, బెంగుళూరు సిటీ, రిజర్వేషనుకు ముందుగా ఆయా మేనేజర్లకు వ్రాయండి

అమ్మకము

సీమప్యాకింగు రస్క్, తదితర యింజనులు 4 YHR-20/22 HP, 4 YHR 15/16½ HP, 13/14 కూపర్ 10, 16, 20 HP యన్మార్. డెలివరీకి వెంటనే దొరుకును. వివరములకు సూర్య ట్రేడింగ్ కంపెనీ, 20, లింగి చెట్టివీధి, మద్రాసు 1

వేలం నోటీసు

ఆకివీడులోని ఆంధ్ర సోప్ యిండస్ట్రీస్ లిమిటెడ్ వారికి చెంది, బ్యాంకుకు తనఖా పెట్టిన ప్రశస్తమైన గ్రేడు (అమెరికన్) కాస్టిక్ సోడా సుమారు 9 టన్నులు, అప్పు తీసుకొన్న వారి బాధ్యతమీద, 4-10-49 సా. 4 గం లకు ఆకివీడులోని ఆంధ్ర సోప్ యిండస్ట్రీస్ లిమిటెడ్ వారి ఆవరణలో బహిరంగ వేలమున అమ్మబడును. పాట పెట్టదలచినవారు, బ్యాంకుకు వ్రాసి మిగతా వివరములు తెలిసికొనవచ్చును.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్,
భీమవరం

ఉబ్బసం మందు

అనసూయకొండ మూలిక (రిజిస్టర్డు)
దీనిని 6-10-49 పౌర్ణమినాడు తీసుకుంటే ఉబ్బసవ్యాధి ఒక మోతాదుతో పూర్తిగా నయమగును బాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను
Mahatma S. K Doss
P O Chitrakot (Banda)

అగ్నిబాల్ (కడుపు నొప్పికి టానిక్ పొడరు) ఇది ఆమ్లము, అజీర్తి, వాతము, గుండెమంట. ఆకలి లేకపోవుట. నిద్రలేమి, కూలినొప్పులు. జఠరసంబంధమైన వ్రణములు మున్నగువాటికి అద్భుతమైన చికిత్స 100% గుణమిచ్చుటకు గ్యారంటీ ఖరీదు బుడ్డి రు 3-4. వి పి పి అ 14 లు జాబులు రు 9/- వి పి పి రు 1-6

అతిమూత్రవ్యాధి సోమమహంతక్ అతిమూత్ర వ్యాధికి రామబాణము దీనిని పదిరోజులు వాడితే అద్భుతమైన గుణము కనబడును అతిమూత్ర వ్యాధి పీడితులకు 'సోమ-మహంతక్" పరప్రసాదము ఖరీదు రు 5-8 వి పి పి అ 14 లు జాబులు యింగ్లీషులో వ్రాయవలెను
BAIDYANATH AYURVEDASHRAM
Prop KJ-M BHATTACHARYA (A P)
120/1/1 Upper Circular Road Calcutta

"పద్మరాగమూలిక"

ఇది అష్ట ఐశ్వర్యముల నొసగి సర్వజన వశీకర మొనర్చెడి పద్మరాగమూలిక భూలోకమున మానవుల కలభ్యమైన పద్మరాగమును మాణిక్యమెడ్డి సత్ఫలముల నొసగునో ఈ మూలికను ధరించినవారి కట్టి సంకల్పముల నొసగి చెడుగులను, దుష్టగ్రహ బాధలను బాపి, ఆయురారోగ్య ఐశ్వర్య, సకల శుభసంపదల నిచ్చి సంకల్పసిద్ధులుగానొనర్చి ఇంద్రభోగముల నోలలాడించు మూలికా మణి యిది పాండవులు వనవాసమొనర్చిన పవిత్రమైనవిరాటపర్వతారణ్య ప్రాంతమందలి ప్రశస్తమగు నొక దేవమూలిక నందెహమేలా ? ఈ మూలికగల తాయెతును వెంటనే తెప్పించి ధరించి మీరుడు
వెల రు 2-0-0 లు శ్రీ పరమేశ్వరాశ్రమం శృంగవరపు కోట, విశాఖ జిల్లా

అల్పమనస్సుకూగురుతర కార్యభార నిర్వహణకూ ఎన్నడూ పొత్తుకుదరదు

భాషాసమస్య తృప్తికరంగా పరిష్కారమైనందుకు సంతోషిస్తూ అనుయాయులకు పటేల్ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 కాంగ్రెసు వారుమి ఎలాగైతేనేం దీక్షపట్టి బ్రహ్మాండమైన భాషాసమస్యను కాంగ్రెసు సంస్థకు తగినరీతిగా పరిష్కరించినందుకు తన హృదయపూర్వకమైన ఆనందాన్ని ప్రకటిస్తూ, భారత ఉపప్రధాని సర్దార్ పటేలు, ఎసెంబ్లీలోని కాంగ్రెసుపార్టీ చీఫ్‌విప్ అయిన సత్యనారాయణసింహాకు లేఖ వ్రాశారు

"మీ అధ్యక్షుడునూ, సర్వసమ్మతంగా సుహృద్భావంతో భాషాసమస్య పరిష్కరించడానికి జరిగిన విడువని యత్నాలు విజయవంతమై, కాంగ్రెసు పార్టీలో చీలికలు రానవసరంలేకుండానూ తద్వారా ప్రమాదం జరగకుండానూ పోయినందుకు నేనెంతో సంతోషిస్తున్నాను," అని సర్దారు పటేలు వ్రాశారు

"ఇటువంటి ముఖ్యమైన విషయంలో ఎంతో కాలం క్రిందటే మనం ఒక సమాధానానికి వచ్చి వుండ వలసింది. అట్లా మనం చేయలేక పోవడమూ, అట్లా చేయకపోవడంలో పార్టీ విశ్వాసం, పరస్పర ప్రేమ, ఒకే సంస్థకు చెందిన వాళ్ళము కావడమూ, గూడా మనం మరిచి పోయి వ్యవహరించడమూ, నా మనస్సును తీవ్రంగా కలత పెట్టాయి.

ఇది సామాన్యమైన విషయం అయి వుంటేనా కంత బాధగా వుండేది కాదు అసామాన్యమైన ఇటువంటి సమస్యల విషయంలో మనం ఉచితంగా, మనం సంస్థ యొక్క గౌరవానికి తగినట్లు నడుమలో వున్నట్లయితే ఎంతో బాగా వుండేది అయినా ఈ అనుభవంతో మనం ఒక గుణపాఠాన్ని నేర్చుకొని, ఇక ముందు మనం చేనా, కొంచెం విశాల దృష్టితో ప్రవర్తించ గలమని ఆశిస్తున్నాను. అప్పుడే మనం మనల్ని ఎదుర్కొంటున్న సర్వమైన సమస్యలను ధైరంతో, ఎత్తాసంతో పరిష్కరించడంలో మన బాధ్యతలను నెరవేర్చగల వాళ్ళమౌతాము అల్పమనస్కత, గురుతర కార్య భార నిర్వహణం రెంటికీ ఎప్పుడు పొత్తు కుదరదు

సంస్థాన ప్రభుత్వాలు పెట్టుబడి ఖర్చులు తగ్గించాలి

కేంద్రప్రభుత్వ ఉత్తరువు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైదరాబాదు, సెప్టెంబరు 17.— పెట్టుబడి ఖర్చులతో కూడిన కొత్త పథకాలను ఆమోదించవద్దనీ, లోగడ ఆమోదించిన పథకాల విషయంలో ఇండియా ప్రభుత్వ శాఖతో సంప్రదించకుండా భారీ పెట్టుబడులు వహించవద్దనీ ఇండియా ప్రభుత్వ సంస్థాన శాఖవారు అన్ని సంస్థాన సమాఖ్యలకూ ఒక సర్క్యులరు పంపారు.

సంస్థాన ఆర్థిక విచారణ సంఘం వారి శిఫార్సులను ఇండియా ప్రభుత్వం వారు పరిశీలిస్తున్నారట ఫెడరలు ఆర్థిక సమీకరణకింద, సమీకరణ జరిగినవి లేగాయతు ఫెడరలు వ్యవహారాలకు గాను సంస్థానాలూ, సంస్థాన సమాఖ్యలూ చేసే పెట్టుబడి బాధ్యతలకు కేంద్రప్రభుత్వం జవాబుదారీ వహించాలని ఈ శిఫార్సులలో ఉన్నది.

ఈ సర్క్యులరు కాపీ హైదరాబాదు ప్రభుత్వానికి పంపబడింది.

ముస్లింల కర్తవ్యం

ప్రముఖనాయకుల ప్రకటనలు

సికింద్రాబాద్, సెప్టెంబరు 15 హైద్రాబాద్ సంస్థానంలోగల ముస్లిందరు ప్రస్తుత నూతన వ్యవస్థకనుగుణ్యంగా నడచుకోవటం నేర్చుకొనవలసిందని విజ్ఞప్తిచేస్తూ, ముజ్లిస్‌ఇత్తేహాదుల్ ముసిల్మీన్ పయ్యదాలీ నేడొక ప్రకటన చేసెను. సంస్థాన ముస్లింలలోని కొంతమంది యింకా పాకిస్తానే తమను రక్షించగలదని ఎదురుచూస్తున్నారనీ, యిది ఒట్టి భ్రమయేననీ, భారతదేశంలో నున్నంతకాలం వారు భారతీయుల మనే భావించుకోవలెననీ ఆయన ఉద్బోధించెను ప్రతిసమస్యను మతదృష్టితో చూడటాన్ని ఖండిస్తూ, హైద్రాబాద్ రాజ్యాంగ పరిషత్తులో ముస్లింలకు స్థానాలు ప్రత్యేకించాలని కోరరాదని ఆయన ముస్లింలకు సలహా యిచ్చెను.

సంస్థాన ముస్లింలందరు సంస్థాన కాంగ్రెస్‌లో విరివిగా చేరవలసిందని బహదూర్ ఆలీమిర్జా అను మరియొక ముస్లిం నాయకుడు విజ్ఞప్తి చేసెను

జిల్లాబోర్డు ఎన్నికలు

నెల్లూరుజిల్లా ఫలితాలు

నెల్లూరు, సెప్టెంబరు 17 ఈ జిల్లా బోర్డు ఎన్నికలలో బోర్డులోని 52 స్థానాలకు కాంగ్రెసుకు 37 స్థానాలు, స్వతంత్రులు 7, సోషలిస్టు ఒకటి, కమ్యూనిస్టులకు ఒకటి లభించినవి ఇంకను కొన్ని తాలూకాల ఫలితాలు తెలియవలసి యున్నది

తాలూకాలవారీగా గెలుపొందినవారి పేర్లు యిక్కడ పొందుపరచుట అయినది

నెల్లూరు తాలూకా కనుపూరు సర్కిలు సోమిరెడ్డి ఆదినారాయణరెడ్డి (కాం) పెదూరు సర్కిలు వంగల్లు కోదండరామిరెడ్డి, కోవూరు తాలూకా కోవూరు సర్కిలు, గాదిరాజు కాళయ్య (కాం), ఉదయగిరి సర్కిలు పంబారం వెంకటరెడ్డి (కాం), నందిపాడు సర్కిలు గణపం వెంకటరెడ్డి (కాం), కందుకూరు సర్కిల్ రావి అచ్చయ్య (కాం), బొందు కొండయ్య (కాం), శింగరాయి కొండ సర్కిలు నలమోతు చంచురామానాయుడు (కాం), గూడూరు సర్కిలు నల్లపరెడ్డి, చంద్రశేఖర రెడ్డి (కాం), తిక్కవరం సర్కిలు వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి, నాయుడుపేట సర్కిలు దువూరు నలారెడ్డి (కాం), కావలి సర్కిలు కనుమళ్లి సుబ్బరామయ్య (కాం), దర్శి తాలూకా కొట్లపల్లి గురప్పనాయుడు (కాం), హరిజన రిజర్వుడు కోరాబత్తుని చిన్నయ్య (కాం), తాళూరు సర్కిలు ఇనుముగంటి బ్రహ్మారెడ్డి (కాం), కోచర్ల కోట సర్కిలు కనుమర్తిపూడి కోటయ్య (కాం), పొదలి సర్కిలు అలవల నరసింహము (స్వ).

నెల్లూరు తాలూకాలోని ముత్తుకూరు పర్వేపల్లి సర్కిలు ఈపూరు బలరామిరెడ్డి (స్వ), కొవ్వూరు తాలూకాలోని కొడవలూరు సర్కిలు జొన్నా కోటయ్య (కమ్యూనిష్టు), ఆత్మకూరు తాలూకా కలువాయి సర్కిలు కరణం పద్మనాయుడు (స్వ), బుగ్గోట్ల సర్కిలు యిందుపూరు బలరామిరెడ్డి (స్వ, జలదం సర్కిలు కాసు నరసయ్యనాయుడు (స్వ) కావూరు సర్కిలు పేడికొండ అంకమనాయుడు (స్వ) (స్వ వి.)

కృష్ణాజిల్లా

కైకలూరు, సెప్టెంబర్ 16 కైకలూరు తాలూకాలో జిల్లాబోర్డు ఎన్నికలలో యీ కిందివారు గెలుపొందారు

కైకలూరు ఫిర్కా జనరల్ స్థానం, నంబూరి తిరుపతిరాజుగారు (స్వ), హరిజన రిజర్వుస్థానం గరికిముక్కుల అశ్వీర్వాదము (స్వ), మండవల్లి ఫిర్కా జనరల్‌స్థానం గుడివాడ రామచంద్రరావు (కాం) పోటీలేదు, కానుకొల్లు ఫిర్కా జనరల్‌స్థానం అట్లూరి వెంకటసుబ్బయ్యగారు (కాం) పోటీలేదు వడాలి ఫిర్కా జనరల్ స్థానం కాజ ఉమామహేశ్వరరావు (కాం), కలిదిండి ఫిర్కా జనరల్ స్థానం శ్రీ గుడిపాటి సూర్యనారాయణ (స్వ).

అనంతపురం జిల్లా

పెనుకొండ, సెప్టెంబరు 17 అనంతపురము జిల్లాబోర్డు ఎన్నికలయందు, పెనుకొండ తాలూకానుండి యీ క్రిందివారు గెలుపొందిరి.

పెనుకొండఫిర్కా (సా) పి అప్పిరెడ్డి (స్వ) జనాబ్ మస్తాన్ హుసేన్ (ముస్లిం రిజర్వు).

రొద్దంఫిర్కా (సా) బి. రామిరెడ్డి (కాం)

బుక్కపట్టణం ఫిర్కా కె. వి. శ్రీనివాసరెడ్డి (కాం).

కొత్తచెర్వు ఫిర్కా నుండి ఎ. చిదంబర రెడ్డిగారు (కాం) పోటీలేక నే ఎన్నుకొనబడిరి

కార్మికులకూలిని జప్త్ చేయరాదు

హైదరాబాదు, సెప్టెంబరు 17 కార్మికుల కూలిని, ఇండ్లలో పని చేయువారి జీతమును జప్తునుండి మినహాయించు సవరణను హైదరాబాదు ప్రభుత్వమువారు సివిల్ ప్రొసీజర్ కోడ్డుకు చేసియున్నారు.

హైదరాబాదు ప్రభుత్వ కార్మిక శాఖవారు నేడు గావించిన ప్రకటన ఈ విషయమును తెలుపుచున్నది.

కృష్ణానది నీటి మట్టం

విజయవాడ, సెప్టెంబరు 17 కృష్ణానది నీటి మట్టం నేడు ఆనకట్ట పై 6. 5 అడుగులున్నది

విజయవాడలో ఆంధ్ర ఆస్థానకవి సన్మానోత్సవదృశ్యాలు



ప్రగాని కుమారస్వామి రాజాగారు ఆస్థానకవి పట్టము నొసంగి ఉపన్యసించుచూ ఉన్నారు



శ్రీ 'ఆస్థానకవి' బిరుదుచిహ్నాలు ధరించి వేదికపై ఆసీనులైయున్న శాస్త్రిగారు.

సభికు అధ్యక్షతవహించిన ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ పట్టాభి రామలింగారెడ్డిగారు అధ్యక్షప్రసంగం చేస్తున్నారు.

అస్వస్థులుగా ఉన్నందున వేంకటశాస్త్రిగారిని వేదికపైకి ప్రత్యేకకుర్చీలో తీసుకొని రావలసివచ్చింది.



ఆస్థానకవి పట్టప్రదానోత్సవ సందర్భమున శ్రీ శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారికి 17 వ తేదీన వివిధసంస్థలవారు సమర్పించిన సమ్మానపత్రాలు, పారితోషికములు

భద్రతామండలి సభ్యత్వానికి పోటీ

మొత్తం 59 ఓట్లలో 40 వరకూ ఇండియాకురావచ్చు

న్యూయార్కు, సెప్టెంబరు 17. విశ్వరాజ్యసర్వసమాఖ్యకానికి హాజరయ్యే భారతీయ ప్రతినిధివర్గంలో సభ్యుడుగా నవనగర్ జామ్ సాహెబ్ రేపు న్యూయార్కుకు రానున్నాడని తెలిసినది.

సోమవారంనాడు ఇతర సభ్యులైన శ్రీమతి సుచేతకృపాలనీ, డా॥ జె డి సూర్యా, సచ్చిన్‌చౌధ్రీ, కరుంకర్, శోభన్, కూడా న్యూయార్కుకు వస్తారు.

సమావేశమునకు మంగళవారం నాడే నూత్నాధ్యక్షుడు ఎన్నుకోబడతాడు ఈ పదవికి ఇంతవరకూ నామినేట్ చెయ్యబడినది. జనరల్ కార్లస్ రోమ్యులో (ఫిలిప్పైన్సు) ఒక్కడే.

సమితి క్రిందగల అనేక సంఘాలలో దేనికైనా అధ్యక్షుడ సంపాదించిచాలని బర్మా ఆతురపడుతున్నట్లు తెలుస్తున్నది. భద్రతామండలిలో ఏర్పడిన ఖాళీలలో ఒక దానిని తాను సంపాదించాలని ఇండియా భావిస్తున్నట్లుకూడా తెలుస్తున్నది ఈ ఖాళీలు ఈ నెలాఖరుకు భర్తీ చేయబడతాయి. ఇండియా అధ్యక్షత్వమును అమెరికా, బ్రిటన్, కెనడా, మరికొన్ని దక్షిణమెరికన్ రాజ్యములు సమర్థిస్తున్నవి కొన్ని మధ్య ప్రాచ్య రాజ్యములు కూడా సమర్థించవచ్చును 59 ఓట్లలో 40 వరకూ ఇండియాను అభించవచ్చును. ఇండియా తరఫున సభ్యత్వం వహించటానికి ప్రముఖ రాజ్యాంగ వేత్తయైన సర్ బి. యన్ రావుగారు తగినవాడని ఇక్కడ భావిస్తున్నారు

పండిట్ నెహ్రూ అమెరికావచ్చినప్పుడు సమితి సభకు ఒకరోజు హాజరు అవుతారని ప్రధానకార్యదర్శి ట్రిగ్వెలీ ప్రకటించటంతో ఇక్కడ చాలామందికి సంతోషం కలిగినది.

నెహ్రూసభలో కమ్యూనిస్టుల దురాగతం

ఫిరోజ్‌పూర్, సెప్టెంబరు 17

ఈ వేళ ప్రధానమంత్రి ఉపన్యసిస్తుండగా, సమావేశంలో జరిగిన అల్లరుల గురించి డిప్యూటీ కమిషనర్ అధికారరీత్యా ఈ ప్రకటన చేసెను సమావేశం జరుగుతుండగా, 6 గురు కమ్యూనిస్టులు ఎర్రజెండాలను చేతబట్టుకొని నినాదాలు చేస్తూ లోపల ప్రవేశించారు, వీరి ఆగమనానికి కనం కోపాద్రిక్తంకాగా, కాంగ్రెసు స్వచ్ఛందసేవకులు వారిని శాంతపరచడానికి ప్రయత్నించారు ఇంతలో కమ్యూనిస్టులు కాంగ్రెసు సేవకులమీద కలియబడడానికై ముందుకు దూసుకొని వెళ్లారు.

అక్కడఉన్న ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఇది గమనించి కమ్యూనిస్టులకు అడ్డువెళ్లి వారిని నిలవరించడానికి ప్రయత్నించాడు ఈ ప్రయత్నంలో అతనికి తలమీద పీపుమీద గాడమైన పేట్లు తగిలినది. కమ్యూనిస్టులు అతని బెల్టులో ఉన్న పిస్తోలును లాగుకొనుటకు ప్రయత్నించిరి అప్పుడు సబ్ ఇన్‌స్పెక్టరు వెనకతగ్గకుండా పిస్తోలు తీసి తనమీద కలియబడ్డ వ్యక్తి కేసి బారుచేసి కాల్చాడు దానితో కమ్యూనిస్టులు భయపడి వెనక్కుతగ్గారు; 5 గురు కమ్యూనిస్టులు పారిపోవడానికి ప్రయత్నించారుగాని ప్రజలు వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అక్కడ ఉన్న ఒక సివిల్ సర్జన్ గాయపడిన వారికి తక్షణమే చికిత్సచేసెను కమ్యూనిస్టులు ప్లానువేసుకొనివచ్చి ఈ రభస అంతా చేశారని తెలుస్తున్నది.

నాట్యరంగోద్ధరణ సంఘం

ప్రభుత్వంవారు నియమించిన నాట్యరంగోద్ధరణ సంఘం యీ దినువరీతి రాయలసీమలో సంచారం చేయును — గుంటకలు- యీ నెల 22, 23 తే బళ్లారి 24,25 కర్నూలు 25,27, అనంతపురం 28.

రాజ్యాంగపరిషత్ సమావేశం అక్టోబరు 6 వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 భారత రాజ్యాంగ పరిషత్తు నేడు కొంతసేపు సమావేశమై మన దేశమును ప్రాచీన కాలంనుండీ వాడుకలోనున్న "భారత్" అనేపేరుతోనే పిలుచుటకు తీర్మానించినది.

ఈ తీర్మానమునకు సభ్యులు వర్షిస్తూ "భారతమాతకిజై" అని నినాదాలు చేసిరి.

డా॥ అంబేద్కర్ ప్రతిపాదించిన సూత్రమును సవరిస్తూ, "భారత్, లేక ఇంగ్లీషు భాషలో ఇండియా రాష్ట్రముల సమాఖ్య ఉండవలెను." అని ఒక సవరణను హెచ్. వి. కామత్ ప్రతిపాదించారు

"రాష్ట్రములనగా, ప్రస్తుతమునకు మొదటి షెడ్యూలులోని 1, 2, 3 భాగములలో నిర్దేశించబడిన ప్రదేశములై ఉండవలెను." అనిమరొక సవరణను కూడ కామత్ ప్రతిపాదించారు

"ఇండియా అనగా, భారత్ "ఒకే ఏకీకృత సమాఖ్య" అని సూత్రరూపమును సవరించుటకు బ్రజేశ్వర్ ప్రసాద్ ప్రయత్నించారు "రాష్ట్రాల సమాఖ్య" అని అనటానికి ఆయన ఇష్టపడలేదు.

ఇరవురి సవరణలను అధ్యక్షుడు త్రోసివేశారు

మౌలానా హజ్రత్ మోహానీ రెండు సవరణలను ప్రతిపాదించారు

"ఇండియా, యు. యస్. యస్ ఆర్ మోస్టరుగా యూనియన్ ఆఫ్ ఇండియన్ సోషలిస్టు రిపబ్లిక్, యు. ఐ యస్. ఆర్. అని పిలువబడవలెను" అని మొదటి సవరణ. "యు. యస్. యస్. ఆర్ మోస్టరుగా ఇండియా లేక భారత్ యు యస్ యస్ ఐ అని పిలువబడవలెను. (యూనియన్ ఆఫ్ సావరిన్ స్టేట్స్ ఆఫ్ ఇండియా లేక భారత్)" అని రెండవ సవరణ

మిగతా సూత్రములన్నిటినీ ఆమోదించకుండా ప్రథమ సూత్రమును చర్చించుటకు లక్ష్మీనారాయణసాహూ అభ్యంతరం చెప్పారు. ఈ అభ్యంతరం నిన్ననే చెప్పివుంటే ఆలోచించేవాడినని అధ్యక్షుడు జవాబిచ్చారు. (భారతదేశ నామకరణంపై నిన్ననే చర్చ ప్రారంభమైనది)

"భారత్" అనేపేరు అతి ప్రాచీనమని సమర్థిస్తూ కల్లూరి సుబ్బారావుగారు హిందీ భాషను "భారతి" అని అంటే బాగుంటుందని సూచించారు.

తరువాత జరిగిన చర్చలో సేర్ గోవిందదాసు, బి యమ్ గుప్త, రామసహాయ్, కమలాపతి త్రిపాఠి, సేర్ హరగోవిందపంత్ మున్నగు సభ్యులు పాల్గొంటూ తమ అభిప్రాయాలను వ్యక్తీకరించారు.

సవరణలు ఓటుకు పెట్టగా అన్నీ వీగిపోయినవి. డా॥ అంబేద్కర్ ప్రతిపాదించిన చిన్న సవరణతో అసలు సూత్రం ఆమోదించబడింది.

ఆ సూత్రస్వరూపమిట్లున్నది.

1 వ క్లాజు ఇండియా, అనగా, భారత్ రాష్ట్రముల కూటమిగా ఉండవలెను 2 వ క్లాజు అందులోని రాష్ట్రములు, ప్రదేశము ప్రస్తుతానికి, మొదటి షెడ్యూలులోని 1, 2, 3, భాగాలలో నిర్దేశించ బడిన రాష్ట్రములు, ప్రదేశములు అయి వుండవలెను.

తరువాత పరిషత్తు తాత్కాలికంగా అక్టోబరు 6 వరకూ వాయిదా వేయబడినది

తూ. గో జిల్లా బోర్డు అధ్యక్షుని ఎన్నిక

కాకినాడ, సెప్టెంబర్ 16: తూర్పు గోదావరి జిల్లా బోర్డు అధ్యక్షుని ఎన్నిక అక్టోబరు 24 వ తేదీని జరుగునని తెలుస్తున్నది సెప్టెంబరు నెలాఖరులోగా కాంగ్రెస్ పార్టీ సభ్యుల సమావేశం జరుగును.

(స్వ వి)

సిపాయి అరెస్టు

పొన్నూరు, సెప్టెంబరు 17 ఉక్కుమల్ల ప్రకాశం అను సిపాయి, మిలిటరి నుండి పరారైవచ్చి, వుప్పరపాలెంలో దాగిఉండగా పొన్నూరు పోలీసులు అరెస్టు చేసి రేపల్లె జిల్లా జైలులో రిమాండులో నుంచారు. (స్వ వి)

ఆంధ్రనిర్మాణ కార్యక్రమ సేవకుల మహాసభ

రాజమండ్రి, సెప్టెం 17 ఆంధ్ర నిర్మాణ కార్యక్రమ సేవకుల మహాసభ యీ నెల 30వ కడియంకు దగ్గరగా నున్న దామిరెడ్డి పల్లిలో జరుగును. టంగుటూరు ప్రకాశంగారు అధ్యక్షత వహిస్తారు ఆచార్య వినోబాభావే ప్రారంభిస్తారు

విధిలేకపోతేనేతప్ప పాకిస్థాన్‌తో మనకు యుద్ధంరాదు

భారతదేశం ఎన్నటికీ ముందుచెయ్యి జేసుకోదని నెహ్రూ ఉద్ఘాటన

లూధియానా, సెప్టెంబరు 18 లూధియానాలో యేర్పాటుచేయబడినబహిరంగ సభలో ప్రధాని నెహ్రూ ఇలా ప్రసంగించారు

భారత పాకిస్థాన్ దేశాలమధ్య వున్న విభేదాలన్నిటినీ యుద్ధంద్వారాగాక, సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని కోరుతున్నది. ఈ విషయాన్ని విస్పష్టంగా ప్రకటించటానికి భారతదేశం సంసిద్ధంగా వుంది భారతపాకిస్థాను దేశముల మధ్య యేదో యుద్ధం వచ్చిపడుతుందని పుకార్లు బయలుదేరుతున్నయ్ ఈ రకం పుకార్లు నేను పాకిస్థాన్ పత్రికల్లోచూస్తున్నాను పాకిస్థాన్ ప్రజల మనసులలో నుంచి ఈ అనుమానాలు తొలగించుటయెలాగో నాకు బోధపడటంలేదు. మీరు మటుకు లేనిపోని అలజడులు పెట్టుకోవద్దు. మీదైనందిన కార్యకలాపాల నన్నిటినీ శాంతిగా నిర్వహించుకుంటూ వుండాలి పాకిస్థాన్‌తో యుద్ధం తటస్థించుతుందనే నేనుకోవటంలేదు పాకిస్థాన్‌వచ్చినమీద దాడిచేస్తేనేగాని మనం యుద్ధానికి దిగేదిలేదు తిరిగి మరొక ప్రపంచ యుద్ధం రాకూడదనే కృతనిశ్చయంతో మనం వడుస్తాం. కారణమేమిటంటే తిరిగి ప్రపంచ యుద్ధం తటస్థించితే ప్రపంచమంతా ధ్వంసమైపోతుంది

'భారతదేశం ఏకూటమిలోనూ చేరదు మనం అందరితోనూ కలసిమెలసి బ్రతకాలని చూస్తున్నాం. అలాంటి పరిస్థితిలో పాకిస్థాన్‌పట్ల ఇంచుక భిన్నమైన విధానాన్ని యెందుకు అమలుజరుపుతాం. కాశ్మీర్ మన సాయాన్ని అపేక్షించటం చేత మనం పాకిస్థాన్‌తో పోరాడవలసి వచ్చింది

ముందుగా తొందర పడి మనంమాత్రం పాకిస్థాన్‌పై ఎన్నడూ దెబ్బ తీయమనే విషయం ఖచ్చితంగా నమ్మండి కాని, పాకిస్థాన్ గనుక మనపై దండయాత్ర సాగిస్తే, దాన్ని స్థిరసంకల్పంతో ఎదుర్కోవడం మాత్రం తథ్యం."

దేశ ఆర్థిక పరిస్థితిని గురించి ఉపన్యసిస్తూ భారత ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు "భారతదేశ ఆర్థిక పరిస్థితి అసంతృప్తికరంగా వున్న దనడం తప్పు అసంతృప్తికరంగా వున్నదేమో కోవడం దురభిప్రాయమే అనిపించుకుంటుంది నిష్పాక్షికంగా ఆలోచిస్తే భారతదేశ ఆర్థిక పరిస్థితి చక్కగానే వున్నది. ఐతే దురదృష్ట వశాత్తూ దేశోన్నతియ సాధనకై జేసిన అనేక నిర్మాణ పథకాలను, దేశం ఇతరత్రా అనేక తీవ్ర సమస్యలను ఎదుర్కొనవలసివున్న కారణంచేత కొనసాగించ లేకపోవలసివచ్చింది ఈ తీవ్ర సమస్యలలో ఆహారంకొరత శరణార్థులకు పునరావాసకల్పన మొద లైనవన్నీ వున్నవి ఒక విదేశీయుడు నాతో భారతదేశ ఆర్థిక సంపద అమోఘమైనదని చెప్పాడు హిమవత్పర్వతాలనుండి దేశంలోకి అనేక మహానదులు ప్రవహిస్తున్నవి ఇదంతా మన సంపద కాదా? ఈ మధ్య కొన్ని సెలక్రితం రాజపుటానా ఎడారుల క్రింద ఒక సముద్రం వున్నదని కనిపెట్టాడు. దీని అర్థమేమిటంటే మనం ఆ ఎడారి ప్రాంతాన్ని అంతా సస్యశ్యామలంచేసి అధికాహారోత్పత్తి సాగించవచ్చునన్నమాట"

తర్వాత, అధికాహారోత్పత్తి సాగడం అనవరమనీ, అప్పుడు గాని కోట్ల కొలదిగా జరుగుతున్న ధన వ్యయాన్ని ఆరికట్టలేమనీ అన్నారు. తూర్పుపంజాబు అధికాహారోత్పత్తి చేస్తున్న సహాయంపట్ల ప్రధాని నెహ్రూ సంతృప్తి వెలిబుచ్చారు ఈ సభకు దాదాపు 3 లక్షలమంగి ప్రజలు హాజరైనారు నెహ్రూ 45 నిమిషాల సేపు ప్రసంగించారు

ప్రధాని నెహ్రూ అంబాలాకు ఈ రాత్రి 10 గంటకు లూధియానా నుంచి విమానంలో చేరారు శ్రీ॥ పంజాబు గవర్నర్ త్రివేదీ ప్రభృతులు విమానాశ్రయంవద్ద స్వాగతం చెప్పారు

లూధియానాకు రాక

జలంధర్, సెప్టెంబర్ 18 ప్రధాని నెహ్రూ తాను పర్యటించనున్న విహారం తాలూకు ఇంకెక్కడ మరమ్మతు వచ్చిన కారణంగా ఫిరోజ్‌పూర్‌నుంచి కారులో బయలుదేరి లూధియానా వచ్చారు మధ్యత్రోవలో కారు డైవరుతో నెహ్రూ ఈ పేర ఉదయం 10-30 గంటకు లూధియానా చేరారు. ప్రజలు రోడ్డుపై పొడుగునా రోడ్డు యిరువైపులా గుంపులుగాచేరి నెహ్రూకు స్వాగత మిచ్చారు

వీరి వెంట తూర్పు పంజాబ్ ప్రధాని భీమసేన్ సాచార్ కూడా వున్నారు భీమసేన్ సాచార్ ప్రధానికి డాక్టర్ గోపీచాంద్ భార్గవ, సర్దార్ ఉజ్జల్‌సింగ్, తూర్పు పంజాబ్ శాసనసభాధ్యక్షులు సర్దార్ కపూర్‌సింగ్, గియానీగురుముఖ్‌సింగ్, లేహ్నాసింగ్ మొదలైన అధికారులను పరిచయం చేశారు.

తరువాత కారులో ప్రధాని నెహ్రూ 'జవహర్ కాంతికీక కేంద్రా'నికి వెళ్లారు. అక్కడ వున్న 9000 మంది కాంతికీకలకు ప్రధాని ఇలా అభయమిచ్చారు 'మరీ వృద్ధులైపోయినవారు తప్ప తక్కినవారంతా యేదో ఒక పనిచేస్తూ వుండాలి ఆ ఉద్దేశంతోనే కాంతికీక కేంద్రాలను కర్మాగార కేంద్రాలుగా మార్చాం నేను ఫ్రెంచి కాలనీలకు వెళ్ళవలసి వచ్చింది అక్కడ వాలుగైను వారాలుండి తిరిగి వస్తాను వచ్చిన వెంటనే అందరికీకరియైన వృత్తులు కల్పించి స్థాయిచిక్కేలాగూ దేశాభ్యుదయానికి అనువుగా తగిన పనిపాటలు చేస్తూవుండేలాగూ చేస్తాను నెహ్రూ తరువాత స్థానికంగా వున్న కాంగ్రెస్ కార్యకర్తలను కలవనున్నారు. పారిశ్రామికులుకూడా ఒక నివేదికను సమర్పించారు.

"మీ ప్రత్యేకత, స్వేచ్ఛ నిలబెట్టుకోండి"

ఫ్రెంచిఇండియా ప్రజలకు కమీషనర్ చాంబన్ హితోపదేశం

పుదుచ్చేరి, సెప్టెంబరు 17 "చంద్రనగర్ ఇండియాలో సాధ్యమైనంత త్వరలో విలీనం చెయ్యబడుతుంది." అని ఫ్రెంచి ఇండియాలోని ఫ్రెంచి కమీషనర్ కె. జి. చాంబన్ నేడిక్కడ ప్రకటించారు.

దక్షిణ భారతంలో ఫ్రెంచి స్థావరాలలో జరుగబోయే రిఫరెండమును గూర్చి చెబుతూ, "జనవాక్య నిర్ధారణ ఫలితము లెట్లా వున్నప్పటికీ, మీ ప్రాంతము మిగతా భారతదేశంవంటిదే కాదు కనుక మీరు మీ ప్రత్యేకతను, స్వేచ్ఛను, స్వయం నిర్ణయహక్కును నిలబెట్టుకొంటారని నేను విశ్వసిస్తున్నాను.

ఫ్రెంచి ఇండియాలో ఆర్థికపరిస్థితి చాల బాగున్నది ఇండో చైనానుంచి బియ్యం దిగుమతి చేసుకుంటున్నాము. విద్యా, ఆరోగ్యశాఖలు సంతృప్తికరంగా పని చేస్తున్నవి" అనికూడా చాంబన్ ఫ్రెంచిఇండియా శాసనసభలో మాట్లాడుతూ అన్నారు.

డచ్చిమంత్రివర్గం చర్చ

హేగ్, సెప్టెంబరు 18 డచ్చి ప్రభుత్వ ప్రత్యేక సమావేశం నేడు జరిగింది. ఈరాత్రి ఒక ప్రధానమైన ప్రకటన వెలువడ నున్నది.

పన్ను లేకుండా తప్పించుకొంటున్న ఆదాయం దాదాపు 1000 కోట్లు

భారతప్రభుత్వానికి అదనపు ఆదాయం 10 కోట్లవరకు రాగలఅవకాశం

బొంబాయి, సెప్టెంబరు 17. ఇక్కడ కొటాపు విధాన పరిశీలన కమిటీ మూడించిన మార్పులను అమలుపరచుట మూలముగా ప్రస్తుతపు ఆదాయపు పన్నుల వసూళ్లలో రూ 10 కోట్లు ఎక్కువ కమూలు కాగలదని సదరు కమిటీ ఆశించుచున్నట్లుగా తెలియుచున్నది. ఈ కమిటీకి ఛేయిర్‌మన్ కోర్టు న్యాయమూర్తి యులయ్ వరదాచారిగారు అధ్యక్షులు, గత మూడు దినములనుండియూ వీరు బొంబాయి నగరములోనే యీ పరిశీలనకమిటీ సమావేశములను జరుపుచున్నారు. దేశంమొత్తముమీద రూ 1,000 కోట్లవరకు మొత్తము లెక్కలేలిన ఆదాయముపై ఆదాయపు పన్ను విధింపబడక తప్పించుకొని యున్నదని సదరుకమిటీ అంచనావేసెను. ఒక్క బొంబాయి రాష్ట్రములోనే రూ 300 కోట్లవరకు ఆదాయపుపన్ను విధింపబడని రహస్యాదాయము కలదని అంచనావేసిరి. యుద్ధకాలంలోను యుద్ధానంతర మందును ప్రతిసంవత్సరము గూ 80 కోట్ల ఆదాయము పన్నువిధింపులేక తప్పించుకొనుచున్నదని వీరు మదింపువేసిరి బొంబాయిలో ఆదాయపు పన్నును చెల్లింపక తప్పించుకొనిన ఆసాముల కేసులు అనేకము వీరు బయటకుతీసిరి ఈ ద్రవ్యమంతయును బ్యాంకులలోని ద్రవ్యనిక్షేపాలైన కేలమాలిగలయందు దాచబడియున్నది ఈ ద్రవ్యమును లెక్కలోనికి తీసికొనుటకును ఆయా ఆసాముల నిల్వధనముగా లెక్కించి ఆదాయపు పన్నును విధించుటకును తగిన సాధనోపాయము కనిపించుట లేదు. ఇదియొక పెద్దసమస్యగా నున్నది. పెద్ద పెద్ద వర్తకులు తాము గడించిన రహస్య వ్యాపార లాభద్రవ్యమును నగల రూపములోను వెండి బంగారుల రూపంలోను వజ్రములు మెదిలైన రత్నముల రూపములోను కంపెనీల షాటాలలోను సెక్యూరిటీ పత్రములలోను దాచుకొనియున్నారు కాబట్టి యీ విధముగా దాచుకొనబడియున్న ద్రవ్యమును గూర్చి దరియాప్తు చేసి సరియైన లెక్క తనిఖీ చేయవలెనని యీ కమిటీ సిఫార్సు చేసినది

భీమసేన్ సచార్‌కు కాశ్మీర్‌ప్రధాని ఆహ్వానం

జలంధర్, సెప్టెంబరు 18 శ్రీనగర్‌లో ఈ నెల 24, 25, 26 వ తేదీలనజరిగే కాశ్మీర్ జాతీయమహాసభకు రావలసిందిగా కాశ్మీర్ ప్రధాని అబ్దుల్లా తూర్పుపంజాబు ప్రధాని సచార్‌గారిని ఆహ్వానించినట్లు తెలుస్తున్నది తూర్పుపంజాబు మిగతామంత్రులు ఇతర ప్రముఖులనుకూడా ఆహ్వానించారు

కాంగ్రెస్ సంఘాల పునర్ వ్యవస్థీకరణ

వెంటనే అవసరమని మైసూరు కాంగ్రెస్ కార్యకర్తల తీర్మానం

మైసూరు, సెప్టెంబరు 18 అఖిల మైసూరు సంస్థానకాంగ్రెసు కార్యకర్తల మహాసభ నేడు కె పట్టాభిరామన్ గారిఅధ్యక్షతను ఇక్కడ జరిగింది సంస్థానంలోని కాంగ్రెస్ సంఘాల కన్నిటికీ వెంటనే ఎన్నికలుజరిపి, పునర్‌వ్యవస్థీకరంచాలని ఒక తీర్మానం చేశారు. స్వరాజ్యం వచ్చాక కాంగ్రెసు వ్యవస్థలో నైతికపతనం తటస్థించిందనీ, కాంగ్రెసు బలంగా పనిచేయాలంటే తరచు ఎన్నికలు జరుగుతూండటం అవుసరమని తీర్మానంలో పేర్కొన్నారు.

అధికాహారోత్పత్తికి సహకారోద్యమం

ఆహారకమీషనరు సూచనలు

పూనా, సెప్టెంబరు 18 భారతదేశంలో అధికాహారోత్పత్తికి సహకారోద్యమం ఏ విధంగా తోడ్పడగలదో, ఆహారకమీషనరు ఆర్. కె. పాటిల్ నేడు ఇక్కడజరిగిన బొంబాయి రాష్ట్ర సహకార మహాసభలో ఉపన్యసిస్తూ వివరించారు.

మనదేశంలో ఒక్కొక్కరికి వుండే భూమి చాలా స్వల్పం. కనుక సహకార పద్ధతుల ననుసరించి సాగు జరిగేటందుకు ప్రోత్సాహమివ్వాలి రైతులకు అవసరమగు అప్పులను సహకార సంఘాల ద్వారా ఇవ్వాలి వ్యవసాయ దారులకు ఇప్పటికంటే ఎక్కువగా రిజర్వు బ్యాంకు నుంచి అప్పులు ఇప్పించేటందుకు వీలున్న దేమో ప్రస్తుతంపరిశీలిస్తున్నాం చిరు విస్తులు, ఎరువుల పంపకము వ్యవసాయశాఖ నుంచి సహకార సంఘాలకు మార్చాలి ధాన్య సేకరణలో కూడా సహకారులు తోడ్పడాలి. ప్రభుత్వము సమకూర్చిన సౌకర్యములతో వచ్చే అదనపు పంటలో నూరింట అరవై వంతులు ప్రభుత్వానికి ఇప్పించడంలో కూడా వీరు సహకరించాలి, అని పాటిల్ అన్నారు.

మహాసభ అధ్యక్షుడు కె. ఎ. మదన్ తన ఉపన్యాసంలో బొంబాయి రాష్ట్రంలో దాదాపు 13000 సహకార సంస్థలున్నవనీ, 19 లక్షలమంది సభ్యులున్నారనీ, 60 కోట్ల రూపాయల పెట్టుబడి ఉన్నదనీ తెలిపి, అధికాహారోత్పత్తికి ఈ రాష్ట్రంలో సహకారోద్యమం ఏవిధంగా తోడ్పడుతున్నదీ వివరించారు

ఆహారధాన్యాల భద్రపరచు మార్గాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 ఆహారధాన్యాలను భద్రపరచేమార్గాలు, పంపిణీ సక్రమంగా జరిగే విధానాలు అన్వేషించేందుకు ఏర్పరుపబడిన సంఘం, ఆయాచోట్ల ధాన్యసేకరణ ఎట్లా జరుగుతున్నదీ, దేశీయ ధాన్యాలనూ, విదేశీయధాన్యాలనూ ఏ విధంగా ఎక్కడ నిల్వచేస్తున్నదీ పంపిణీ ఎలా జరుగుతున్నదీ, తెలుపవలసిందిగా అన్నిరాష్ట్రాలు, సంస్థాన ప్రభుత్వాలను కోరింది.

భారత దేశంనుంచి ఎగుమతుల హెచ్చింపు

పరిశీలనసంఘం నివేదికత యారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 భారత దేశం నుంచి ఎగుమతులు ఎక్కువగ జరగడానికి ఏమి ఎట్లా చేయాలనే విషయం పరిశీలించడానికి నియమింపబడిన సంఘం, నివేదికను తయారుచేసి నిన్న భారత ప్రభుత్వానికి సమర్పించింది

ప్రభుత్వం ఇప్పుడు ఈ నివేదికను పరిశీలిస్తున్నదని దీంలోనిఅనేక నూచనలపై ఈనెలాఖరు లోగా నిర్ణయాలు జరుగుతాయనీ తెలిసింది

ఎగుమతులు హెచ్చాలంటే ప్రభుత్వం ఏమిచేయాలో నివేదికలో వివరంగా సూచించారట

బ్రిటన్‌లోని స్టెర్లింగ్ నిల్వలహామీపై అమెరికా ఇండియాకు అప్పుఇవ్వాలి

శ్రీఅనంతశయనం అయ్యంగార్ ప్రకటన:

'అమెరికన్ పెట్టుబడుల లాభాలన్నీతీసుకొని పోకూడదు'

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 ఇండియాకుగల స్టెర్లింగునిల్వల సెక్యూరిటీ మీద, అమెరికన్‌ప్రభుత్వం భారతప్రభుత్వానికి బ్రిటిష్‌వారి హామీతో ఋణమివ్వాలని భారతశాసనసభ డిప్యూటీ స్పీకరు అనంతశయనం అయ్యంగార్ ఇవ్వాళ అన్నారు దీనివలన మనకు ఆర్థికంగా చాలా లాభాలు కలుగుతాయని ఆయన అన్నారు.

ఇండియాలో అమెరికనులు పెట్టుబడులు పెట్టడాన్నిగూర్చి చెబుతూ, ఆ పెట్టుబడులమీద వచ్చే లాభాలను అమెరికనులు ఏటేటా పూర్తిగా తీసుకుపోవడానికి ఇండియా అనుమతించదనీ, కొంత లాభములను మాత్రమే డాలర్ రూపంలో పెట్టుబడిదారులు తీసుకుపోవాలనీ అయ్యంగార్ అన్నారు

అమెరికాలో దిగుమతి పన్నులభారం అత్యధికంగా వుండటంవల్లనే ఇండియా, తదితర స్టెర్లింగుదేశాలు తమ ఎగుమతి వస్తువుల ధరలను ఎంత తగ్గించుదామన్నా, సాధ్యం కావటంలేదనికూడా ఆయన అన్నారు

ప్రపంచ ఆరోగ్య సమితి

ఆగ్నేయాసియా శాఖ: ఈ నెల 26 న ఢిల్లీలో సభ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 — ప్రపంచ ఆరోగ్య సమితి వారి ఆగ్నేయాసియా ప్రాంతీయ సంఘం ఇక్కడ ఈ నెల 26 వ తేదీన సమావేశం ప్రారంభించనప్పుడు ఆగ్నేయాసియాలోని వివిధ దేశాలు పొల్గొని, తమతమ ప్రాంతాల్లోని ఆరోగ్య సమస్యలను చర్చిస్తాయి ఆస్ట్రేలియా, బర్మా, సింహళం, ఇండియా తాయిలాండు, ఫ్రెంచి ఇండియా తరపున ఫ్రాన్సు, పోర్చుగీసు ఇండియా తరపున పోర్చుగల్ సమావేశంలో పాల్గొంటాయి

ఆగ్నేయాసియాలో ఆరోగ్య సమితి నిర్వహిస్తున్న కార్యక్రమమును సింహళ లోకనం చెయ్యడంకూడా జరుగుతుందనీ, ఆయా దేశాలకు టెక్నికల్ విషయాల్లో సహాయం చేయడాన్ని గూర్చి చర్చలు జరుగుతాయనీ తెలుస్తున్నది.

నెహ్రూ ఉద్బోధ

(1-వ పేజీ తరువాయి)

కొన్ని కొన్ని సంస్థానాలను కూడదీసి సమాఖ్యలక్రింద సంఘటితం చేశాం పాటియాలా-తూర్పు పంజాబ్ సమాఖ్య (పెప్సూ) అలాంటివాటిలో ఒకటి 'పెప్సూ' అనేపేరఒకటుందికూడా పుడి శీర్షశక్తిమీద బాగా పనిచేస్తుంది.

'ప్రపంచం ఎంతో త్వరితగతిని ముందుకు పోతోంది కాని మనం మాత్రం యెప్పటిమాదిరిగా, పూర్వపు సాంప్రదాయాన్ని వదిలి పెట్టకుండా మందకొడిగానే నడుస్తున్నాం. ఉన్నట్టుండి ఒక విపరీతమైన సంఘటన జరిగింది ఆ మహా సంఘటన జరగటానికి కారకుడు మహాత్ముడు. అనేక కష్టనష్టాలనుభవించి అనేక త్యాగాలుచేసి చివరికి 1947 లో మన గమ్యస్థానాన్ని మనం అందుకో గలిగాం. యుద్ధాలవల్లనూ రక్తపాతంవల్లనూ దాన్ని మనం సాధించలేదు మహాత్ముడు చూపిన ధర్మసూత్ర విధానాల ననుసరించి మనమీ ఉత్కృష్టకార్యాన్ని సాధించ గలిగాం. ఇది నలీన యుగానికంతా ఒక మహత్తరమైన పరిణామం, 'మన అభిలాషలకు విరుద్ధంగా దేశవిభజన జరిగింది దాని ప్రభావసానంగా దేశంలోని కొన్ని ప్రాంతాలలో చాలా అనర్థదాయకాలైన కల్లోలాలు చెలరేగినై, పరిపాలనాయంత్రమంత్రా అతలకుతలమైపోయే పరిస్థితి కనిపించింది. కాని అతుపానునంతా యెదుర్కొని స్థాయిగా నిలబడగలిగాం. ఇక నేడు మనమంతా రథచక్రంక్రింద భుజాలుమోపి దేశాన్ని బలయుతంగా చేసుకోవాలి. ఆర్థికంగానూ, నైతికంగానూ అగ్రస్థాయికి చేర్చుకోవాలి.

పాకిస్థాన్ అవలంబించుతున్న పద్ధతులనుమాత్రం వీరుఅనుసరించకూడదు. మనది మతోన్మాదాలకు యేవిధంగానూ తావులేని లౌకిక ప్రజాస్వామికం ఇక్కడ, హిందువులు సిక్కులు ముస్లిములు పర్యటూ సమానమైన హక్కు లనుభవించుతూ మానవత్వంయొక్క మహోత్కృష్టతను నిరూపించుకోవాలి. పాకిస్థాన్ పెడమార్గాన్ని త్రొక్కినంతమాత్రంచేత మనంకూడా పతనమైపోవాలని యెక్కడ వుంది

'దేశాన్ని యీవాడు యెన్నో ప్రబలమైన సమస్యలు ఎదుర్కొని వున్నయ్ దేశవిభజనవల్ల యేర్పడ్డ క్లిష్టసమస్యలనేకం వున్నయ్. పరిశ్రమలను నిర్వహించుకోవలసివుంది. పరిశ్రమలను జాతీయ సంస్థలుగా మార్చుకోవలసివుంది. ఈ సమస్యలన్నిటినీ పరిస్థితులకు అనుగుణంగా వర్తించుకూ శాంతిగా పరిష్కరించుకో వలసివున్నది జమీందారులను రద్దుచేయడం మాత్రం ఇప్పుడు తప్పనిసరిగా జరిగి పోతుంది. కాని యిందువల్ల నష్టపడేవారికి తగిన ముదారాలిచ్చి సాత్వికంతో పరిష్కరించటం జరుగుతుంది అన్నాడు

ఈ బహిరంగ సభ విక్టరీ స్టేడియంలో జరిగింది. పైకప్పు ముడివేసిన కారులో ప్రధాని నెహ్రూ ఈ యీ ప్రదేశానికి వస్తూండగా త్రోవపొడుగునా ప్రజలు మూగి జయజయధ్వానాలు చేశారు. ఆయన కారుదిగగానే పాటియాలా సమాఖ్య సాయుధ దళాలు జాతీయ గీతాన్ని పాడి ఆయనకు స్వాగత మిచ్చారు ఫరీద్‌కోట తహశీల్ కాంగ్రెస్‌వారు యీ బహిరంగ సభను యేర్పాటుచేశారు.

గాయపడిన వ్యక్తి మరణం

లూధియానా, సెప్టెంబరు 18 నిన్న ఫిరోజ్‌పూర్‌లో పండిత నెహ్రూ ఉపన్యసిస్తున్న సమావేశంలో కలభాచేయ ప్రయత్నిస్తూ పిస్టల్ దెబ్బలుతిన్న వ్యక్తి నేడు ఆసుపత్రిలో మరణించాడు.

పండితనెహ్రూ నేటి ఉదయం నిర్ణీత సమయానికి 8½ గంటలకు చెనుక ఇక్కడికి చేరుకున్నారు. ఆయన ప్రయాణంచేసే విమానం ఎగరలేకపోయినందున కారుమీద బయలుదేరగా, కారుటైరుకూడా ఒకటి పగిలిపోయినది. ఆయన ఇక్కడికి చేరగానే పోలీసుబలగం గౌరవవందనం అర్పించినది, (యు. ప్రె)

హైదరాబాదులోని చారిత్రక పత్రాల పరిశీలన

హైద్రాబాద్, సెప్టెంబరు 18. ప్రసిద్ధ చరిత్రకారుడు సర్. యదునాథ సర్కార్, రావుబహదూర్ సర్ దేశాయి హైదరాబాదు ప్రభుత్వ ఆహ్వానంపై ఇక్కడికి వచ్చారు వీరుకూడ దివానీ మాల్, ములీ కచేరీలలోని చారిత్రక పత్రాలను పరిశీలించి, ఇకముందు వీటిని ఎట్లా పదిలపర్చ వలసిందీ సూచిస్తూ ఒక నివేదిక తయారుచేస్తారు. నేడు వీరు దివానీకచేరికి వెళ్ళిచూశారు. సర్కార్ 20న బొంబాయి వెడతారు సర్ దేశాయి ఇక్కడవుండి పని పూర్తిచేస్తారు

పంచదార నరుకు విముదల

భారత ప్రభుత్వ విధానాను సారం హైదరాబాదు ప్రభుత్వం లోగడ పంచదార నిల్వలను స్వాధీనం చేసికొన్నది ఇప్పుడు సరుకును తిరిగి విడుదల చేసింది పంచదార బజార్లలో విరివిగా అమ్మకమగుచున్నది. (స్వ. వి)

ఇండొనేషియన్ రౌండుటేబిల్ సభ

బ్రస్సెల్సు, సెప్టెంబరు 18 రహస్య చర్చలతోసము హేగ్‌నుంచి గత శుక్రవారం ఇక్కడకువచ్చిన ఇండొనేషియన్ రౌండుటేబిల్ సమావేశపు కేంద్రసంఘ సభ్యులు నేడు మరొకసారి సమావేశమై తిరిగి హేగ్‌కు బయల్దేరారు

జావాలోని గెరిల్లా దళాలకు ఉత్తర్వులు

బటేవియా, సెప్టెం 18 —జావాద్వీపపు పడమర, మధ్యభాగాలలో ఉన్న గెరిల్లా దళములన్నీ ఆయుధములను విసర్జించవలెనని ఇండొనేషియన్ రిపబ్లికన్ సైన్యము ఆజ్ఞాపించదలచినట్లు రిపబ్లికన్ కల్నల్ సాదికిన్ నేడు జోగ్యకర్తాల్లో వెల్లడించాడు. రిపబ్లికుకు కావలసిన దొకే సైన్యంగాని అనేకం కాదని అతడన్నాడు

స్టర్లింగ్‌తోనే దక్షిణాఫ్రికా

న్యూయార్క్, సెప్టెంబరు 18 దక్షిణాఫ్రికా ఆర్థికమంత్రి, హేవింగా ఇటీవల వాషింగ్టన్‌లో జరిగిన ఆర్థిక చర్చలలో తమదేశం స్టర్లింగ్‌తోనే స్థిరసంబంధాలను పెట్టుకొని వుంటుందని ఘంటాపథంగా ఉద్ఘాటించినట్లు తెలుస్తున్నది. పౌండు విలువతగ్గినా, తగ్గకపోయినా దక్షిణాఫ్రికా పౌండు సంబంధం స్టర్లింగ్‌తోనే సుస్థిరమై వుంటుందన్నమాట. క్రిస్సు లండనుకు ప్రయాణమై వెళ్ళడానికి పూర్వం హేవింగా క్రిస్సు ప్రత్యేక ఆహ్వానం పంపినందున వెళ్లి బ్రిటిషు హోంశాఖ మంత్రితో అర్థగంటసేపు సంభాషణ జరిపాడు ఇది అతి ముఖ్యమైన సంభాషణ అని హేవింగా అన్నాడు

బెంగాల్ వాటర్ ప్రూఫ్
వర్క్సు (1940) లిమిటెడ్
కలకత్తా, బొంబాయి, నాగపూర్
హెడ్ ఆఫీసు
23 డియేటర్‌గోరు, కలకత్తా

అమ్మకము

టూరింగ్ టాకీ సెట్టు

బాగ పనిచేయుచున్న సరిక్రొత్త టూరింగ్ టాకీసెట్టు అమ్మబడును మూవర్ సింక్రోనస్ (R C A) సింగిల్ ప్రొజెక్టర్ లీప్టర్ 10 H P [ఆయిల్ యింజన్, డైనమో కంపు. దిన్ని కంపెనీవారి వాటర్‌ప్రూఫ్ దేరగుడ్డ, వర్షిచరు. మొదలైన పూర్తిపెట్టు వెంటనే అమ్మబడును. నజరత్‌పేట (పూనమల్లి వద్ద) బిగ్‌చెట్టివీధిలోని దిగువ సంతకముదారు యింటివద్ద తనిఖీ చూచుకోవచ్చును
కే జే. రాజగోపాల రెడ్డియార్.
స్వంతదారు

కావలెను

పగా ముత్యం, నట్, అల్యూమినియము గుండీలకు ఏజెంట్లుకావాలి. నెలకు రు 300/- వరకు సంపాదన జాబులు ఇంగ్లీషులో
Bombay Button Works (A) Beat 3, Amritsar

చిత్రకోట ఉబ్బసం మందు

దీనిని 7-10-49 తేదీ పూర్తిమనాడు వాడితే ఒకమోతాదులో ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది జాబులు యింగ్లీషులో గాని, హిందీలో గాని వ్రాయవలెను
Swami Sachchidanand Swarg Ashram
Pilikothi Chitrakot U P

నేషనల్ ఇండియన్
లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ, లిమిటెడ్
మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ కె.సి.ఐ.ఇ., కె.సి.ఎస్.ఐ. వారివల్ల స్థాపింపబడి
ప్రోస్పెక్టస్ లేక ఎజన్సీ కావలిన యీ దిగువ అడ్రస్సుకు వ్రాయండి
మేనేజరు
8 లాయంజారు, పర్కుంబైల్ బిల్డింగ్స్, కలకత్తా.

విజయవాడ ఆఫీసు బిసెంటురోడు, విజయవాడ మద్రాసుఆఫీసు 334 తంబుచెట్టివీధి, జి టి మద్రాసు
హైదరాబాద్ ఆఫీసు: 1101 సుల్తాన్‌బజార్ హైదరాబాద్ (డక్కన్.)
మధుర ఆఫీసు వెస్టుఉపర్ స్ట్రీట్, మధుర.
మైసూరుస్టేట్ ఆఫీసు 3/3 సిల్వర్ జూబిలీ, పార్కురోడ్, బెంగుళూరుసిటీ.

ముద్రాసు ఏజంట్లు - కార్ అండ్ కో, 2 తంబుచెట్టివీధి, మద్రాసు 1
మధురను స్టాకిస్టులు - ఎం. సి. దలాల్, 100, నైనియప్పనాయక్ వీధి, జి.టి. మద్రాసు

పరిషత్తులో కోరంలోటు

రేపు ఉదయానికి సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెం 17 —దాదాపు 8 వారములుగా జరుగుచున్న రాజ్యాంగ పరిషత్సమావేశమును ఈ నెల వాయిదా వేయవలెనని ప్రయత్నం జరిగింది. కాని తిరిగి రేపు ఉదయం 9 గంటలకు పరిషత్తు సమావేశం కావలెనని అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ నిర్ణయించారు.

ఈ సాయంత్రం 7 గంటలకు పరిషత్సమావేశం ప్రారంభమవగానే దేశం పేరుకు సంబంధించిన నిబంధనలు చర్చకు వచ్చాయి. మౌలానా హజరత్ మొహానీ సవరణ ప్రతిపాదిస్తూ ఇండియాను, సోషలిస్టు రిపబ్లిక్‌ల సమాఖ్య (యు యస్ యస్ ఐ) అని పిలువవలెనని లేదా, ఇండియా లేక భారత్ సర్వస్వతంత్రరాష్ట్రసమాఖ్య అని పిలువవలెనని అన్నాడు

ఈ సవరణపైన తాను చాలా మాట్లాడవలసివున్నదని, ప్రస్తుతం వ్యవధి చాలనందున పరిషత్సమావేశాన్ని వాయిదా వేయవలెనని మొహానీ సూచించాడు. కాని ఆయన ప్రతిపాదనను ఓటుకు పెట్టగా వీగిపోయింది మిగతా సవరణలను చర్చకు ప్రారంభించగా, సభలో 'కోరం' లేదని 74 మంది సభ్యులే వున్నారని మొహానీ అధ్యక్షస్థానం తెలిపాడు. కోరం గట్టకొట్టగా 86 మందే వున్నారు 'కోరం' కావలెనంటే యింకా 11 మంది అవసరం.

చర్చ ఉద్రిక్తంగా జరిగింది. భోజనం చేసి రావడానికి తనకు వ్యవధి కావాలని సమావేశాన్ని కాసేపు వాయిదా వేయమని మొహాని అడిగాడు

కోరం ఏమన్నా లభిస్తుందేమోనాదాన్నా మని అధ్యక్షులు సభను 8 గంటలకు వాయిదా వేశాడు.

కోరంకోసం గట్టిప్రయత్నం జరిగింది గాని లాభం లేకపోయింది. ముగ్గురు మంత్రులసహా మొత్తం 95 మాత్రమే ఉన్నారు. అనంతరం సభ రేపు ఉదయానికి వాయిదా వేయబడింది.

పరిషత్తు కార్యక్రమం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 పరిషత్తు ప్రస్తుత సమావేశంలోను, మరుసటి సమావేశంలోనూ నిర్వర్తించవలసిన కార్యక్రమమును రాజ్యాంగ పరిషదధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు ఈనాడు సూచించారు.

ఈ క్రింద జెప్పిన మాత్రాలను ఈ సమావేశంలోనే పూర్తిచేయాలని ప్రసాద్‌గారు చెప్పారు: 99 వ మాత్రం (పార్లమెంటులో వ్యవహరించవలసిన భాష), 184 వ మాత్రం (కాదనసభలలో వాడుక చేయవలసిన భాషలు) 304 వ 305 వ మాత్రాలు (రాజ్యాంగమును సవరించదలిస్తే అనుసరించవలసిన విధానం) 1 వ మాత్రం (రాజ్యంపేరు, ఇతర వివరాలు 8 వ షెడ్యూలు (షెడ్యూల్డు తరగతులు) 4 వ షెడ్యూలు (గవర్నర్లకు ఉత్తర్వులు) రాజ్యాంగం హిందీపాఠంగురించి కె ఎమ్ మున్షీగారు ప్రతిపాదించే సవరణ, ప్రివీ కౌన్సిలు అధికారములను ఫెడరల్ కోర్టుకు బదిలీచేస్తూ డా॥ అంబేద్కర్ ప్రతిపాదించిన బిల్లు.

ఈ కార్యక్రమము అయిపోగానే, ప్రస్తుత సమావేశం చాలించబడుతుందనీ, పరిషత్తు అక్టోబరు రెండవ వారంలో పునఃసమావేశమై 10 రోజుల్లో తక్కిన మాత్రాలను పూర్తిచేయగలదనీ, ప్రసాద్‌గారు చెప్పారు నూతనరాజ్యాంగం అమలు జరపడానికి ప్రాతిపదికగా ఈ నడిమి కాలంలో కొన్ని తాత్కాలిక నియమాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందనీ, ఈ తాత్కాలిక నియమాలుకూడా వచ్చే సమావేశంలోనే పరిషత్తులో నిర్ణయించబడగలవనీ అధ్యక్షుడు చెప్పగా పరిషత్తు మళ్లీ నవంబరులో సమావేశమవుతుంది, అప్పుడు రాజ్యాంగం తృతీయ పర్యాయం ప్రతిపాదించబడి ఆమోదించబడుతుంది మరుసటి సమావేశంలో చర్చకువచ్చే మాత్రాలలో ప్రధానమైనవి. భారతీయ సంస్థానాలు, అల్పసంఖ్యాకులకు ప్రభుత్వోద్యోగాలు, రాష్ట్రాల జాబితా విశదీకరణ త్వరగా కార్యక్రమాన్ని పరిశీలించేందుకు ఎక్కువ సమయం కేటాయించవలెనని పరిషత్తు ఆదివారంనాడుకూడా సమావేశం కావాలని కొంతమంది సభ్యులు ప్రతిపాదించగా, అధ్యక్షుడు దానికి అంగీకరించెను.

ఆటంబాంబులన్నిటిని సమితిసీలు క్రిందనుంచవలెను

వాషింగ్టన్, సెప్టెంబరు 16 అమెరికా సం॥రా॥ మలలో తయారు చేయు ఆటంబాంబులన్నిటిని విశ్వరాజ్య సమితిసీలు క్రిందనుంచవలెనను ఉద్యమము శాంతికాముల పక్షమున అమెరికాలో సాగుచున్నదని శాంతికాముల సంస్థ కార్యదర్శి హెరాల్డ్ అలగ్జాండర్ గారు నేడు విశ్వ విద్యాలయోపాధ్యాయుల, విద్యార్థుల సభలో ఉపన్యసించుచు చెప్పిరి. ఆటంబాంబు పరిశోధనమును ఐక్యరాజ్యసమితి సాగించవలెనను విషయమై అందరు ఏకీభవించు వరకు ఆటంబాంబు పరిశోధనను యింతటితో మానివేయవలెనని హెరాల్డ్ అలగ్జాండర్ సూచించెను డిసెంబరులో భారత దేశమునందు జరుగనున్న ప్రపంచ శాంతికాముల సభకు ప్రతినిధులను పంపవలెనని రష్యాకు తాను పంపిన ఆహ్వానమును రష్యా అంగీకరించలేదని అలెగ్జాండర్‌గారు వెల్లడించిరి. మూడవ ప్రపంచ యుద్ధమును వారింపగలది మహాత్ముని భావములేనని ప్రా॥ ఇన్‌స్టీన్ నుండి వారము రోజుల క్రిందట తనకు అందిన ఒక లేఖను అలగ్జాండర్ గారు ఉల్లేఖించిరి.

కాఫీ, టీ, నూనె గింజలకు కంట్రోళ్లు

అఖిలభారత కాంగ్రెస్ సంఘం సిఫారసులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 అఖిలభారత కాంగ్రెసు సంఘంవారు ఈ పక్షంలో ప్రకటించిన తమ ఆర్థిక పరిస్థితుల సమీక్షలో ఈ దిగువ సూచనలు చేస్తున్నారు

టీ, కాఫీ, నూనె గింజలమీద కంట్రోళ్ళను, దేవదినంసమా యేర్పాటుచేసి వినిమయాన్ని తగ్గించాలి. టీ వగైరాలను పరకు తేసి ప్రజలను స్వేచ్ఛా వ్యాపార ప్రాంతాలుగా తయారుచేసి, డాలర్ ప్రాంతాలకు ఎగుమతులు పెరిగే సావకాశాన్ని కలిగించాలి.

"ప్రజలు తాము ఉత్పత్తి చేయగలదానికంటే, యెక్కువ వినిమయం చేయటానికి ప్రయత్నించటంవల్ల, ఆర్థికమైన చిక్కులు, నిరుద్యోగమూ ప్రబలుతున్నయ్."

వినిమయవస్తువుల దిగుమతులను తగ్గించి ప్రజల ఆదనపు కొనుగోలు శక్తినుంచి 100 కోట్ల రూపాయలు ఆదాచేయాలి. క్రమమైన మితవ్యయ విధానాన్ని అమలు జరపటంవల్ల ఇది సాధ్యపడి నిరుద్యోగసమస్య కూరటానికి అనువుగా పెట్టుబడి లభించుతుంది.

'వస్తువుల ధరలు, ఆగస్టు 13 తో అంతమయే నెలలో 10 పాయింట్లవరకూ పెరిగినట్లు ఆర్థిక సలహా దారు ప్రకటించిన లెక్కలు తెల్పుతున్నయ్. ఈ దుస్థితి తొలగాలంటే ఉత్పత్తిరంగంలో వున్న క్రమరాహిత్యం పోవాలి' అని ప్రకటించారు

బర్మా అంతర్యుద్ధం

మదయా తిరిగి ప్రభుత్వ స్వాధీనం: విప్లవకారులకు అధికనష్టం

రంగూన్, సెప్టెంబరు 15 — మాండలేకు 20 మైళ్లు ఉత్తరంగాఉన్న రైల్వే గమ్యస్థానం "మదయా"ను బర్మా ప్రభుత్వసేనలు తిరిగి ఆక్రమించినవని మిలిటరి ప్రకటన తెలుపుతున్నది.

ఈ సంవత్సరారంభంలో తెల్లజెండా వలంటీర్లు, కమ్యూనిస్టుల సంయుక్తసైన్యం మాండలేమంచి పారిపోయి మదయాను ఆక్రమించారు.

దక్షిణ షాన్ సంస్థానాల రాజధాని యైన టాంగ్సీ నాక్రమించుకున్న కరేన్ విప్లవసేనలపై ప్రభుత్వవిమానాలు బాంబు దాడి చేసినవనీ, దానిఫలితంగా విప్లవకారులకు విపరీతమైన జననష్టం కలిగిందనీ కూడ మిలిటరిప్రకటన తెలుపుతున్నది.

హెంజాడా జిల్లాలోని ఒక గ్రామమును ప్రభుత్వసేనలు ముట్టడించి, కరేనులకు అధికనష్టం కలిగించి, ఆక్రమించిన వనికూడ ఆ ప్రకటనలో ఉన్నది

జావాలో డచ్చి సేనల ఉపసంహారం

బటేవియా, సెప్టెంబరు 16 జవాలోని డచ్చి సేనలు, గస్తీదళములు మరికొంతమారం వెనక్కి మరలించబడతాయని నమ్మదగిన డచ్చి అధికారవర్గం ద్వారా తెలుస్తున్నది ఇటీవల యుద్ధవిరమణ అమలులోకి రాకముందు బ్రహ్మాండమైనగెరిల్లా యుద్ధమున కాలవాలమైన సురకర్తా, బంజామాస్, పెకలాంగన్ జిల్లాల నుండి డచ్చిసేనలు ఉపసంహరింప బడతాయి

ఈ ఉపసంహారము డచ్చి, రిపబ్లికన్ సైన్యాల సహకారంతో సాగింపబడుతుందని కూడా పై డచ్చి వర్గం వలన తెలుస్తున్నది. కాని ఈ సమాచారమును హేగ్‌లోని డచ్చి మిలిటరి వర్గాలు గ్రహించటంలేదు, ఖండించటం లేదు.

(జావాలో డచ్చిసేనలు గతజులైలో మొట్టమొదటిసారిగా ఉపసంహృతమైనవి రిపబ్లికనులు యుద్ధ విరమణకు అంగీకరించి, హేగ్ రౌండుటేబిల్ సమావేశములో పాల్గొంటామని బాధ్యతం చేసిన తర్వాతనే సంచ్చినారు ఉపసంహారం జరిపి, తీర్మానకారాలో రిపబ్లికన్ ప్రభుత్వమును పునఃప్రతిష్ఠించారు.

విద్యాలయోపాధ్యాయుల, విద్యార్థుల సభలో ఉపన్యసించుచు చెప్పిరి. ఆటంబాంబు పరిశోధనమును ఐక్యరాజ్యసమితి సాగించవలెనను విషయమై అందరు ఏకీభవించు వరకు ఆటంబాంబు పరిశోధనను యింతటితో మానివేయవలెనని హెరాల్డ్ అలగ్జాండర్ సూచించెను డిసెంబరులో భారత దేశమునందు జరుగనున్న ప్రపంచ శాంతికాముల సభకు ప్రతినిధులను పంపవలెనని రష్యాకు తాను పంపిన ఆహ్వానము రష్యా అంగీకరించలేదని అలెగ్జాండర్‌గారు వెల్లడించిరి మూడవ ప్రపంచ యుద్ధమును వారింప గలది మహాత్ముని భావములేనని ప్రా॥ ఇన్‌స్టీన్ నుండి వారము రోజుల క్రిందట తనకు అందిన ఒక లేఖను అలగ్జాండర్ గారు ఉల్లేఖించిరి.

ప్రసిద్ధ గోమతేశ్వర విగ్రహంపై బీటలు

మరమ్మతుకు మైసూరు ప్రభుత్వ ప్రయత్నం

బెంగుళూరు, సెప్టెంబర్ 15 శ్రవణ బెళగోళలో ఉన్న బ్రహ్మాండ మయిన గోమతేశ్వర విగ్రహంమీద బీటలు కనిపించాయని తెలుస్తున్నది విగ్రహంకూడా క్రమంగా పాడైపోతున్నదని తెలుస్తున్నది ఇది జైనుల ప్రధానదేవతి విగ్రహము ఇది బెంగుళూరుకు నూరు మైళ్ల దూరంలో ఉన్నది వానలు, గాలి, మొదలయినవాని వల్ల విగ్రహం పాడైపోతూ ఉండడము చూసి మైసూరు ప్రభుత్వము చాలా భయపడుతున్నారట.

మైసూరు భూగర్భ శాస్త్రజ్ఞులు, డా॥ పిచ్చుముత్తు ఈ విగ్రహం పరిశీలించి ఇది పాడైపోకడానికి గల కారణాలను పరిశోధనలుచేసి తెలుసుకుని వాటికితగిన ప్రతిక్రియ చేస్తున్నా"మని అన్నారు.

చరిత్ర ప్రసిద్ధమైన గోమతేశ్వర విగ్రహం పాడవు 47½ అడుగులు ఇది ప్రపంచాద్భుత వస్తువులలో పరిగణింప బడుతున్నదని తెలుస్తున్నది.

అమ్మకాల పన్ను క్రింద కేసు త్రోసివేత

హైకోర్టు తీర్పు

చెన్నపట్నం, సెప్టెంబరు 15. అమ్మకాల పన్నుక్రింద చోద్యమైన కొక కేసును హైకోర్టు న్యా॥ సోమసుందరంగారు విచారణచేసి, క్రింది కోర్టులో జరుగుచున్న దావా రద్దుచేస్తూ తీర్పు నొసగిరి

హుసేన్ భాయి అండు పన్ను అనే కొంటైకంపెనీ గుంటూరులో ఇండియా గవర్నమెంటు ఏజెంట్లుగా పెయ్యి కొని మిలిటరికి, సప్లయిచేసిన వ్యాపారమునకై 1945-46 సంవత్సరమునకు పై కంపెనీ చెల్లించవలసిన ఒక లక్షరూపాయలు అమ్మకాలపన్ను చెల్లించలేదని గుంటూరు డిప్యుటి కమర్షియల్ టాక్సు ఆఫీసరు ఫిర్యాదు దాఖలుచేసెను. పై అభియోగములో కంపెనీకి సమన్లు జారీ అయి ముద్దాయికి అందకమునుపే గుంటూరు అడిషనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు ఆ ఫిర్యాదును త్రోసివేసి ముద్దాయిని వదిలివేసెను. డిప్యుటీ కమర్షియల్ టాక్సు ఆఫీసరు ఆ కంపెనీమీద మరొకమార్ యీ వ్యవహారమునకే కేసు తిరిగి దాఖలుచేయగా ఒక కూరు పరిష్కారమైన ఫిర్యాదు తిరిగి దాఖలుచేయ వీల్లేదని ముద్దాయిల తరపున క్రిందికోర్టులో వాదింపబడెను. మేజిస్ట్రేటు ముద్దాయి తరపున వాదన అంగీకరించకుండా కేసు సాగింపతో చేసెను కానిమీద ముద్దాయి హైకోర్టులో గతి సంవత్సరం రివిజను దాఖలుచేసెను న్యా॥ పంచాపకేశ శాస్త్రిగారు అడుకు క్రింది కోర్టులో యీ కేసు సాగకూడదని పై ఉత్తరవు చేసిరి అసలు పిటిషనును న్యా॥ సోమసుందరంగారు విచారణచేసి క్రింది కోర్టులో ముద్దాయి తరపున గావింపబడిన వాదన సక్రమమైనదని అభిప్రాయము తెలుపుతూ క్రిందికోర్టులో కేసును రద్దు చేస్తున్నట్టు తీర్పు నిచ్చిరి.

బెజవాడ మున్సిపల్ ఛైయిర్మన్‌పై ఆరోపణలు

విచారణాధికారి నివేదిక

ఇన్‌స్పెక్టరుకు సమర్పించుట

చెన్నపట్నం, సెప్టెంబరు 18 బెజవాడ మున్సిపల్ ఛైయిర్మన్ టి. బి ఎన్ చలపతిరావుగారి పరిపాలననుగూర్చి కొందరు పౌరులు గావించిన కంప్లెయింటుపై మదరాసు ప్రభుత్వమువారు స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్గా విచారణ జరిపించి ఒక నివేదికను సమర్పించవలసినదిగా కోరుతుండిరి. దానిపై ఆ ఇన్‌స్పెక్టరు డిప్టి ఎ. ఎల్. బిని పంపి పూర్తి విచారణ గావించి ఇన్‌స్పెక్టరుకు అని నివేదికను సమర్పించెనని తెలియుచున్నది ప్రభుత్వము ఆ నివేదిక అతిత్వరలో అందచేయగలదనియూ, అదిందిన వెంటనే దీనిపై పరిశీలించి ప్రభుత్వమువారు తుదితీర్పు నొందురనియు తెలియుచున్నది

శ్రీహరికోటకు ఆటవిక శాఖామంత్రి ప్రయాణం

శ్రీహరికోటలోని సరుకు తోటలను పరిశీలించటానికి ఆటవికశాఖా మంత్రి నీలం సంజీవరెడ్డిగారు 24 వ తేదీన మద్రాసునుంచి బయలుదేరి వస్తున్నారు చెన్నపట్నం చుటుపట్ల సరకుతోటలు బాగా వృద్ధిలోకి రాలేదనీ వర్షాలు లేక పోవడమే ఇందుకు కారణమనీ మంత్రిగారు తెలిపిరి చీఫ్ కన్సర్వేటరు మంత్రిగారిని శుక్రవారం దర్శించిరి.

పరిశ్రమల మంత్రి

పరిశ్రమల మంత్రి సి పెరుమాళ్ స్వామి రెడ్డిగారు 18 వ తేదీ సాయంత్రం ఢిల్లీనుంచి ఎక్స్‌ప్రెస్‌లో వచ్చెదరు.

విశ్వవిద్యాలయాలలో ఇంగ్లీషులో బోధ

బలవంతంగా తొలగించుట ప్రమాదకరము

మదరాసు విశ్వవిద్యాలయ తీర్మానం

మదరాసు, సెప్టెంబరు 15 విశ్వవిద్యాయములందు అన్నివిషయములు ఇంగ్లీషులో బోధించే పద్ధతి బలవంతంగా తొలగించుట విద్యార్థులకు నష్టదాయకమేగాక దేశానికి గూడా ప్రమాదకరము అని మదరాసు విశ్వవిద్యాలయం సిండికేటు ఉపసంఘంవారు శిఫారసు చేసిరి ఆ నివేదిక అకడమిక్ కౌన్సిలువారు నిన్న చర్చించిరి. ఉపాధ్యక్షులు డా॥ ఎ. లక్ష్మణస్వామి మదలియారుగారు అధ్యక్షత వహించిరి. ఇండియా ప్రభుత్వంవారు విద్యా సంస్థలందు బోధనా భాషను గూర్చి తీర్మానించి అభిప్రాయార్థం విశ్వవిద్యాలయానికి పంపిరి. అది చర్చింప సిండికేటువారు ఒక ఉపసంఘాన్ని నియమించిరి. వారు, తమ శిఫార్సులందు, విశ్వ విద్యాలయ విద్యార్థులను ప్రత్యేకంగా ఒక భాషలోనే విద్య నేర్చుకోమని నిర్బంధించి యిదివరకున్న పద్ధతి మార్చుట వల్ల దేశంలో విద్య అభివృద్ధి చెందక వెనుక బడునని ప్రస్తుతము అలవాటయిన ఇంగ్లీషు బలవంతంగా నేర్ప బడింది కాదు. క్రమేణ అభివృద్ధి చెందినది వెనుక ఇండియా ప్రభుత్వం వారు విశ్వ విద్యాలయ విషయములందు జోక్యం పుచ్చుకొనే వారుగారు. ఏ భాషలో బోధించాలన్న విషయం విశ్వ విద్యాలయాలకే విడచుట మంచిది. ఫెడరలు ప్రభుత్వ భాష చొప్పించుటకు తొందర పడరాదు అటు తొందర పడినతో దేశానికి అరిష్టమునకు మదరాసు విశ్వ విద్యాలయం అనేక భాషలవారిని ఆకర్షించును. అందుచే కాన్పెండ్ల నుండి యిందు చేరిన కాలేజీలు వాటికి అనుకూలంగా నుండే భాషలలో ఇంటరు 12 గతులందు విద్య నేర్పే ఆచారం గలదు అట్లు జరుగుచేమం చిది. వీలయినంత త్వరలో, ఐదేండ్లలో ఇంగ్లీషును తొలగిం దానికి వీలుండదు. అవసరమూలేదు బలవంతంగా తొలగించుట శ్రేయస్కరంకాదు

"మొదటి డిగ్రీ పరీక్షలో ఫెడరలు ప్రభుత్వ భాష విధిగా నేర్చుకోవాలని నిర్ణయించాలను ఇండియా ప్రభుత్వ సూచనగూర్చి విద్యార్థులపట్లు బలవంతపెట్టకూడదు, అందుకు తగు అవకాశాలు కాలేజీలలో ఏర్పాటుచేయవచ్చని, ఉపసంఘంవారు సూచించిరి.

ఉపసంఘ నివేదిక నిరాకరించి, ఇండియా ప్రభుత్వమువారు సూచించినట్లు చేయాలని ఎన్. వి కృష్ణవారియరుగారు ప్రతిపాదించిన తీర్మానము నిరాకరించబడెను

దొంగనాణెముల తయారు చేసినకేసు

హైకోర్టులో ముద్దాయిదుదల

చెన్నపట్నం, సెప్టెంబరు 16 బళ్లారి సెంట్రల్ జైలులో వర్కింగ్ అర్డర్లీగా నుండిన పి. సుబ్బయ్య స్వాధీనములో నుండిన నొకగదియందు నాలుగు అణాలు రెండు అణాల నాణెములను తయారు చేయు అచ్చు దిమ్మలు 11-1-48 వ తేదీన కొనికినవని అతనిపై పీనల్‌కోడు సెక్షను 235 క్రింద తేబడినకేసులో ఒబ్బారి సెమన్సుజడ్జీ ముద్దాయికి 3 యేండ్లకఠిన శిక్ష రూ 50/- జరిమానాయును దానిని చెల్లించనిపక్షంలో మరొకసెల శిక్ష విధించిరి ముద్దాయి హైకోర్టులో అపీలు చేయగా దొంగనాణెముల సృష్టించే పరికరములు ముద్దాయి స్వాధీనములోనుండినవని క్రిందికోర్టులో సాక్ష్యమున్నట్లు స్పష్టముగా నిరూపింపబడలేదనే కారణముగా న్యా॥ సోమసుందరంగారు క్రిందికోర్టు శిక్షనుపరద్దుచేస్తూ ముద్దాయిని వదిలివేసిరి.

"ప్రకాశంగారి ఆరోపణలు నిరాధారములు"

శ్రీ చంద్రమౌళిగారి ప్రకటన

చెన్నపట్నం, సెప్టెంబరు 16. స్థానిక శాఖామాత్యులు కల్లూరి చంద్రమౌళిగారు ఈ ప్రకటన చేయుచున్నారు - "ప్రకాశంపంతులుగారు ఆంధ్రదేశమునందలి జిల్లా బోర్డు ఎన్నికలను పురస్కరించుకొని గావించిన రెండు ప్రకటనలను చూచితిని బాధ్యతారహితులు చెప్పేమాటలు వినోలేక ఊహాజనిత అనుమానములమీదనో కావించిన ఇట్టి నిరాధార ప్రకటనలు సత్యదూరములు ఇట్టి వ్రాతలను ప్రజలు గమనింపకుందురు గాక" అని మనవి చేయుచున్నాను

డెటిన్యూ విడుదల

చెన్నపట్నం, సెప్టెంబరు 16 భీమగోదావరి డెటిన్యూలు పేరిచర్ల చినసోమరాజు, మధ్యాహ్నపు హనుమంతరావు, పప్పల అప్పారావుగార్లను విడుదలచేయుచు మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తర్వు చేసిరి.

ఆహార సలహా సంఘ పునర్నిర్మాణం

చెన్నపట్నం, సెప్టెంబరు 15 రాష్ట్రమును స్వయంపోషకము చేయుటలో సలహాను ఇచ్చుటకును ఆహార కంట్రోలు, పంపకములో అవధికారుల సహాయమును స్వీకరించుటకు మద్రాసుప్రభుత్వమువారు ఈ అవధికార పథ్యులతో ఉపసంఘము నేర్పరచిరి. ఇందుగల తెనుగుపథ్యులు ఆర్ సూర్యనారాయణ, కాసు బ్రహ్మానందరెడ్డి, మల్లి పూడి పల్లంరాజు, అడుసుమల్లి గోపాలకృష్ణయ్య, బెజవాడ రామచంద్రారెడ్డి, జాగర్లమూడి కుప్పస్వామి చౌదరి, గొట్టిపాటి బ్రహ్మయ్య, బి సి శేషారెడ్డి, అబ్బూరి సత్యనారాయణరాజు, కొంతి రామమూర్తి, ఆర్ వెంకటరెడ్డి, ఎన్ రంగారెడ్డి, గౌతులచ్చన్న, జి. వెంకటరెడ్డి గారలు (అనంతపురం).

ప్రధాని, ఆహార, వ్యవసాయ భూమి శిస్తు, ఆర్థిక, మరమ్మతులు ఇలా కొమంత్రులున్నూ ఆహార వ్యవసాయ శాఖా కార్యదర్శులు, సివిల్ సప్లయి ఆహార ఉత్పత్తి కమిషనరు, సహకార రిజిస్ట్రారు, వ్యవసాయ డైరక్టరు ఇరిగేషను విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీర్లు, రీజియనల్ ఫుడ్ కమిషనరు, ఎస్ ఐ. ఆర్ ఎం ఎన్. ఎం వైశ్వేల ధాన్యం కొట్టు డిప్టి జనరల్ మేనేజర్లు అధికారపథ్యులు. ఇందు కల మొత్తం పథ్యులసంఖ్య 52. అవధికారులు 37 గురు అధికారులు 15 ప్రధాని దీనికి అధ్యక్షులు. ఆహారశాఖ కార్యదర్శి కార్యదర్శిగా ఉందురు.

డెటిన్యూల విడుదల సలహాసంఘం

చెన్నపట్నం, సెప్టెంబరు 16 న్యా॥ కె. సుబ్బారావుగారి స్థానే ప్రజారక్షణ చట్టంక్రింద కైయిళ్ళలోఉన్న డెటెన్యూల విడుదల ప్రధాన సలహాసంఘమునకు అధ్యక్షులు గాన్యా॥ ప్రత్తిపాటి సత్యనారాయణరావుగారిని మద్రాసు ప్రభుత్వమువారు నియమించిరి.

పంచాయతీబిల్లు సెలక్టుకమిటీ

చెన్నపట్నం, సెప్టెంబరు 16 పంచాయతీబిల్లు సెలెక్టుకమిటీ నేడు 11 గంలు మొదలు 1½ గం. వరకు స్థానికశాఖా మాత్యులు కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను జరిగెను. గ్రామముసభలు అధికారరీత్యా పంచాయతీబోర్డు సభ్యులుగాఉండవలెనను నిబంధనను సెలక్టుకమిటీవారు రద్దుచేసిరి అతను ఎన్నికకనిలవవచ్చునా, లేదా అనునది త్వరాత నిర్ణయింతుము. గ్రామాలను వార్డులక్రింద విభజించేక్లాజును కొన్ని సవరణలతో ఆమోదించిరి. 19 వ తేదీన 2 గంటలకు సెలక్టుకమిటీ తిరిగి సమావేశమగును.

తమిళ కరపత్ర జప్తు

చెన్నపట్నం, సెప్టెంబరు 16 — "సెప్రూ పటేల్ సేన తెలంగాణాలో ప్రవేశించిన జర్గుతున్న కథ" అను పుస్తకపు చేరిలో ప్రచురించబడిన కరపత్రములు మద్రాసు ప్రభుత్వంవారు నిషేధించిరి.

కోరంటో, సెప్టెంబరు 17. కెనడియన్ నౌక హారోనిక్ యీ ఉదయం అగ్నిప్రమాదానికి గురియైన కారణంగా నౌకలోని ప్రయాణీకులలో 255 మంది దుర్మరణం పాలైనట్లు తెలుస్తున్నది. యిప్పటివరకూ 184 శవాలు బయటపడినవి. నౌక పూర్తిగా ధ్వంసమైనట్లేనని అనుకొంటున్నారు.

కడప, సెప్టెంబరు 17 ఇటీవలనే జన్మించిన ఒకబిడ్డయొక్క తలమాత్రము నిన్న రెవెనూ కార్యాలయం సమీపంలో కనబడింది విచారించగా దీనిఎవరిదోపుక్కతీసుకొనివచ్చినట్లు తెలిసినది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ వి)

ఒక్క మోతాదు ఆమ్లపిత్తమును నివారించును

MACLEAN Brand Stomach Powder

Alex. C. Maclean

అతి అజీర్ణ బాధయుంటే ఒక్క మోతాదు మెక్లీన్స్ బ్రాండ్ స్టామక్ పౌడరును వాడి చూడండి. ఆశ్చర్యమగు ఈ పౌడరు త్వరగా మరి చేరి అజీర్ణమువల్ల కలిగే అజీర్తి, కడుపులో నొప్పులు, పైత్యము, అంత్ర వాయువు, హృదయపు మంట, మొదలగు బాధలు నివారించును చదివి తెలుసుకోండి. "ఎలెక్స్ సి. మెక్లీన్" అను పంతకము కలదే అసలైనది. జాగ్రత్త

బక్రీద్ ప్రత్యేక ఆఫరు

రు. 50,000 లు గెలవండి

గెలుపు సులభము. పోటీ నెం 8

అంతా సరైన జవాబుకు 1—వ బహుమతి ... రు 40,000

ఎక్కువ కూపనులు పంపినవారికి రు. 10,000.

ముగింపు తేది ప్రవేశరుసుము ఫలితముల తేది

1-10-49 (సింగిల్ కూపన్ రు 0-8-0 12 కూపనులకు రు 5-0-0) 12 10-49

దీనిలో 5 గదులున్నవి 5 నుండి 9 వరకు అంకెలు వాడి మొత్తం 35 సంఖ్య వచ్చునట్లు చేయవలెను ఒక సంఖ్య ఒకేసారి వాడవలెను కరెక్టు సొల్యూషను పుదుక్కోట యూనియన్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిటు చేయవలెనది.

35

పోటీ రూల్సు ప్రకారము, సాదా కాగితంమీద ఎన్ని కూపనులైనా రుసుముతో పంపవచ్చును ప్రవేశరుసుము మణియార్డరు ద్వారా గాని పోస్టల్ ఆర్డర్ ద్వారా గాని మాత్రమే పంపవలెను మణియార్డరు పంపేటప్పుడు కూపనుతో మణియార్డరు రశీదు పంపవలెను మణియార్డరు రశీదుతో పంపని కూపనులు అంగీకరింపబడవు బహుమతులు మంజూరుచేయుటలో మేనేజరు తీర్పు ఖాయము ఈ పోటీ గురించి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు వసూలైన మొత్తము బట్టి బహుమతులు పంచబడును. కరెక్టు ఆన్సర్లు, బహుమతుల జాబితా కావలసినవారు కూపనులతో పాటు రు. 0-2-0 బిళ్లలు పంపవలెను. ఇతర రూల్సు మామూలు

మీ అడ్రెసు, కూపను, ఇంగ్లీషులో వ్రాయండి,

SAIBABA CONCERNS (A. P.)

Santhanapuram, Pudukkottai Trichy Dt

GOVERNMENT OF INDIA

DISPOSALS

సెప్టెంబరు వేలం ప్రోగ్రాము—సవరణలు రద్దు చేయుట.

ఆవడి వెహికిల్ డిపోవద్ద, 1949 సెప్టెంబరు 23, 27 వ తేదీలలో బండ్లయొక్కయు, ఆవడి 276 బి. ఓ. డి వద్ద, 1949 సెప్టెంబరు 29 వ తేదీన అదనపు స్టోరులయొక్కయు షెడ్యూలు గావింపబడిన వేలములు రద్దుచేయబడినవి

ప్రకటించినది

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు)

యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగు, ఎఫ్‌ప్లనేడ్, మద్రాసు

AC/RCDM/32



డి. డి. మలామ్.

బట్టకు మరకగాను, ఉపశమనము నిచ్చును. దద్దుర్లు, గజ్జి, చిడుము, తామరలకు దివ్యౌషధము డబ్బీ 1-8 పెద్దది 8 అణాలు, చిన్నది 4 అణాలు,

సోల్ ఏజంట్లు:

మహాత్మా & కంపెనీ

జోడాసంకూ, కలకత్తా. ఫోన్ బి బి 4101

డిస్ట్రిబ్యూటర్లు రాజా మెడికల్ స్టోర్సు,

విజయనగరం సిటీ. వైజాగ్ జిల్లా

ఇప్పుడు రెండు ప్రాణాపాయకరమైన కీటకనాశనిలు *

ఒక క్రొత్త ఫ్లిట్‌లో గలవు తక్షణమే నశింపజేయుటకు మరియు ఇకముందు రక్షణీయముగానుండుటకు

"ద్విగుణీకృతముగా" ధనిచేయు యీ క్రొత్త ఫ్లిట్‌ను ఈగలు, దోమలు, బొద్దంకులు తదితర కీటక సమూహములపై చల్లినచో యించుమించుగా ఇవి తక్షణమే చనిపోవును

మరియు వారముల పర్యంతము యివి చేరకుండుటకు గోడలమీదను, వీరువాలలోను, ఇల్లలక్రిందను, వడక కుర్చీలు పరుపులక్రిందను ఫ్లిట్‌ను చల్లుడు

ఫ్లిట్ అది ప్రపంచములోకెల్ల పరిచితగా అమ్ముడుపోవుచున్న కీటకనాశని

స్టాండర్డ్ — వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

FT 5 TL

ఉత్తర అట్లాంటిక్ రాజ్య రక్షణకార్యకలాపాలు

అమెరికాలో 12 దేశాల సమాలోచన. రక్షణసమితి ఏర్పాటు

వాషింగ్టన్ సెప్టెంబరు 17 ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక తాలూకు రాజ్యాలకు సంబంధించిన వ్యవహార సంఘం నేడిచ్చిన ప్రథమంగా సమావేశమై

బ్రిటన్, అమెరికా కెనడా ఫ్రాన్సు బెల్జియం, నార్లాండ్సు లక్సంబర్గు నార్వే, డెన్మార్కు ఇటలీ పోర్చుగల్ విదేశాంగమంత్రులున్నూ ఇన్లాండ్ తరపున అమెరికాలో వున్న రాయబారి యున్నూ ఈ సమావేశంలో పాల్గొన్నారు

ఈ సంఘమునకు శాశ్వతికంగా అధ్యక్షుడుగా పనిచేయడానికిగాను లార్డు హేస్టింగ్సు ఇస్మేను నియమించారు

ఈ సంఘమునకు తాలూకు రక్షణ యంత్రాన్ని ఎట్లా నిర్మాణం చెయ్యాలి అన్న విషయాన్నిగూర్చి సమాలోచనలు ప్రారంభమైనాయి ఈ సమాలోచనల అనంతరం వీరు ఒక రక్షణసమితిని ఒక్కదానినే గాక, ఈ ఒడంబడికను అమలుజరపడానికి విస్తృతమైన ఒక్కవ్యవస్థను ఏర్పాటు చేశారు

ఇందరుకూడి ఆలోచించి సిద్ధంచేసిన రక్షణపథకంలో ఈ అంశాలు వున్నట్లు తెలుస్తున్నది

1 ఒడంబడికతాలూకు అన్ని దేశాలకు ఈ కమిటిలో సభ్యత్వం వుంటుంది ఇది అక్టోబరు 5వ తేదీనాడు సమావేశమౌతుంది

2 ఒడంబడికతాలూకు 12 దేశాల సైనికాధికారులతో ఒక సైనికసమితిని ఏర్పాటుచెయ్యాలి ఇది సర్వసామాన్యంగా వాషింగ్టన్‌లో సమావేశమౌతూ వుంటుంది

3 ఒడంబడిక రాజ్యాలతాలూకు 5 ప్రాంతీయభాగాలకు సంబంధించిన ప్రాంతీయ సంస్థానసంఘాలను ఏర్పాటుచేసి వీటి కార్యక్రమాన్ని సమాహార క్రమంలో నడపడానికిగాను బ్రిటన్ అమెరికా, ఫ్రాన్సు దేశాలతో ఒక స్థాయి సంఘాన్ని ఏర్పాటుచెయ్యాలి

4 ఉత్తరఅమెరికా పశ్చిమయూరప్ ఉత్తర యూరపు మధ్యధరాప్రాంతం ఉత్తర అట్లాంటిక్ ప్రాంతాలు ఇవి ప్రాంతీయభాగాలు

5 ఈ ప్లానింగు గ్రూపులు ఆయా ప్రాంతాలకు సంబంధించిన రక్షణకార్యకలాపాలనుగూర్చి పథకాలను తయారు చేస్తాయి

ఇందులో ఒక్కొక్క గ్రూపులో పనిచేసే దేశాలు

(1) ఉత్తర యూరోపియన్ గ్రూపులో బ్రిటన్ డెన్మార్కు నార్వే దేశాలు వున్నాయి అమెరికాగూడా వీరితో కలిసి పనిచేయడానికి అంగీకరించినది

(2) పశ్చిమ యూరోపియన్ గ్రూపు బెల్జియం, ఫ్రాన్సు, లక్సంబర్గ్ హాలండ్ బ్రిటన్‌వున్నాయి కెనడా ఈప్రాంతంతో కలిసి పనిచేయడానికి అంగీకరించింది అంతేకాక, డెన్మార్కు ఇటలీలుగూడా ఈ గ్రూపుతో కలిసి పనిచేయగలవని పై అధికార ప్రకటలో వుంది

(3) దక్షిణ ఐరోపా పశ్చిమ మధ్యధరా ప్రాంతాలకు చెందిన వర్గంలో బ్రిటను ఫ్రాన్సు ఇటలీ దేశాలు వున్నాయి

(4) ఈ నాలుగో వర్గంలో కెనడా, అమెరికాలు కలిసి పనిచేస్తాయి

(5) ఉత్తర అట్లాంటిక్ ప్రాంతీయ వర్గంలో బెల్జియం డెన్మార్కు, కెనడా ఫ్రాన్సు, ఐస్‌లాండ్ నెదర్లాండ్సు, నార్వే పోర్చుగల్, బ్రిటన్ అమెరికా దేశాలున్నాయి

ఈ అన్ని వర్గాలు కలసి పనిచేసే అవకాశాన్ని కల్పించగల అధికారం రక్షణ సమితికి దత్తంచేయబడింది అంతేకాక ఇతర దేశాలుగూడా ఈ అన్ని వర్గాల్లో స్థాయి సంఘంగాని, ఇందులో ఏవొక్క ప్రత్యేక దేశాన్ని బంధిస్తూ ఎటువంటి నిర్ణయం చేసేందుకు వీలులేదు

కాని, ఈవర్గ సమావేశాల్లో తాము అంగీకరించిన పని చేయగల సామర్థ్యాన్ని కల్పించే అంశాలుగూడాకొన్ని ఈ అధికార ప్రకటనలో వున్నాయి

కాగా ఈ వర్గాలుగాని ఈ వర్గాలను నడపడానికి ఏర్పాటు చేయబడ్డ సంస్థలను అమలుజరిపే విషయంలో ఈ అన్ని దేశాల ప్రభుత్వాలు బాధ్యతవహించి పనిచెయ్యాలి

డాలర్ చర్చలు జయప్రదంగా జరిగినవి క్రిప్స్ ప్రకటన

లండన్, సెప్టెంబర్ 17 స్టరిగ్ ప్రాంతపు డాలర్ కాటాన్నిగురించి వాషింగ్టన్‌లో అమెరికా కెనడా బ్రిటనుల మధ్య జరిగిన చర్చలు అతి జయప్రదంగా జరిగినవని బ్రిటిష్ ఖజానా మంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ నేటి రాత్రి చెప్పడం చాడ ఈయన నేటి రాత్రే అమెరికా నుంచి విమానంలో ఇక్కడికి వచ్చాడు

స్టర్లింగ్ డాలర్ సమస్యను ఇంకా బాగా పరిష్కరించగల చర్యలు ముందుముందు తీసుకోబడతవని ఆయన చెప్పడం చాడు

"విదేశాంగ మంత్రి బెవిన్ ఇప్పుడు వాషింగ్టన్‌లో చాల పని తొందర మీద ఉన్నాడు ఆయన నేను కలిసి అమెరికన్ కెనెడియన్ మంత్రులతో జరిపిన సమావేశాలు చాల జయప్రదంగా జరిగినట్లు భావిస్తున్నాను ప్రస్తుత పరిస్థితులకు ఉపకరి చేవాటి సెన్సో మేము సమావేశంలో పాధించాము సమావేశంలో కనిపించిన సహకారభావాన్ని చూస్తే సమస్యను పరిష్కరించడానికి ఇంకా ఎక్కువ చర్యలు తీసుకోవటం సాధ్యం కాగలదని ఆశించవచ్చును అని ఆయన అన్నాడు

పార్లిమెంటులో ప్రతిపక్షాలపక్ష నాయకుడు ఆంతోనీ ఈడెన్ కన్సర్వేటివ్ పార్టీ సమావేశంలో నేడు మాట్లాడుతూ వాషింగ్టన్ చర్చలపై వ్యాఖ్యానించాడు 'అమెరికా ఇంకా మనకు సహాయం చేయటానికి సిద్ధంగా ఉన్నదని ఆ చర్చలు నిరూపిస్తున్నవి కాని స్వేచ్ఛ రణ కోసం మనం చేసే ప్రయత్నాలేమీ మాత్రం ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు మన సమస్యల పరిష్కారానికి దీర్ఘకాల సాధనాల విషయమై మనం కామన్వెల్తు దేశాలతో మాత్రమే మనం చర్చించగలం అని ఆయన అన్నాడు

కాశ్మీర్ కమిటీ సమావేశము

శ్రీనగరు సెప్టెంబరు 17 అయిక్య రాజ్య సమితిచే నియమింపబడిన కాశ్మీరు వ్యవహార పరిశీలన కమిటీ నేడుదయము తిరిగి గంటన్నరసేపు శ్రీనగరులో సమావేశమైనది కాశ్మీరు వివాద విషయములో జరుగదగిన మధ్యవర్తిత్వ పరిష్కార పద్ధతినిగూర్చి కమిటీచేసిన సూచనలవిషయమై ఇండియా ప్రభుత్వము నివేదించిన అభిప్రాయ సూచికయొక్క అనుబంధపత్రమును నేటి సమావేశములో కమిటీ పరిశీలించెను అనంతర చర్యనుగురించి ఏవిధమైన నిర్ణయము జరుగలేదు ఈ కమిటీ తిరిగి రేపు సమావేశము కావచ్చును

హేగ్ రౌండుటేబిల్ సమావేశం

ప్రతిష్టంభనలో పడలేదని అధికార ప్రకటన

హేగ్, సెప్టెంబరు 17 హేగ్‌లో జరుగుతున్న ఇండోనీషియా రౌండు టేబిల్ సమావేశములో ఎట్టి ప్రతిష్టంభనగాని అడ్డంకులూ సంభవించలేదని నేడొక ప్రకటన స్రవరచింది

ఇంత రకూ ప్రాథమిక విషయాలను చర్చించటంలోనే సభవారికి సరిపోయిందనీ ఈ ప్రాథమిక చర్చల అనంతరం ముందు ఏ విషయాలను చర్చించాలన్న సంగతి బాగా నిశ్చితమైనదనీ ఆ ప్రకటన తెలుపుచున్నది (ఈ ప్రకటన చేసినది సమావేశ ప్రధాన కార్యదర్శి)

అందుచేత సారధ్య సంఘంవారికి మీదట అత్యంత ప్రధాన విషయాలన విభేదాలను తుణ్ణంగా చర్చించి, సమావేశపు భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు

ఇండోనీషియన్ ఫెడరలిస్టు ప్రతినిధులకు తోడ్పడవానికై నేను న్యూయార్కు నుండి ఇచటకు వచ్చిన సుమత్రో, రౌండుటేబిల్ సభ మొదట అనుకున్న రెండు నెలల కాలాన్ని దాటికూడా జరగవచ్చునని అన్నారు

చర్చలలో కల్లా ముఖ్యమైన బండ సమస్య డచ్చి కిరీటాధికారాన్ని గూర్చి అని చెబుతూ 'డచ్చివారు డచ్చిరాణికి నిర్ణయాధికారాలుండాలనీ రిపబ్లికనులు అసలెట్టి అధికారాలూ ఉండరాదని భావిస్తున్నారు ఫెడరలిస్టులు మధ్యస్థ మార్గ మవలంబిస్తున్నారు

బెల్జియంలో రహస్య చర్చలు

రౌండుటేబిల్ సభలో పాల్గొనే మూడు ఎక్షాల ప్రతినిధులు నేడు బెల్జియంలోని హామూర్‌లో రహస్య సమావేశం జరిపారు అర్ధరాత్రివేళ మొదటి సమావేశం జరిపారు

జోగ్జకర్తావద్ద కమ్యూనిస్టు మహాసభ

ఇండోనీషియన్ రిపబ్లికన్ రాజధానియైన జోగ్జకర్తాకు 20 మైళ్ల దూరంలో ఎర్ర కమ్యూనిస్టుపార్టీవారు మహమ్మద్ జోని నాయకత్వక్రింద నేడు సమావేశం జరుపప్రయత్నించారు కాని ఈ సమావేశాన్ని రిపబ్లికను సేనలు చెదరగొట్టివేశారు

ఇండోనీషియాలోని డచ్చిసేనలు తక్షణమే ఖాళీచేసిపోవాలని ఒత్తిడిచేయటానికి యీసభ ఉద్దేశింపబడినదని జోనీ నిన్న జోగ్జకర్తాలో ప్రకటించాడు కాని యిట్టి సమావేశం ప్రస్తుతం క్లిష్టదశలోనున్న హేగ్ చర్చలకు భంగకరం కావచ్చునని అధికారులు తలచి దానిని చెదరగొట్టివేశారని తెలుస్తున్నది

ఇండోనీషియన్ రిపబ్లికన్ స్వాతంత్ర్య ప్రదానంచేయటానికి జరుగవలసిన ప్రయత్నాలలో ఒకభాగంగా, ముందు డచ్చిసేనల నన్నిటినీ కేంద్రీకరించటం అవసరమని ఒక డచ్చిమిలిటరీ ప్రతినిధి నేడు చెప్పాడు

బంగారువిలువడాలర్ల లెక్కలో మార్పు కల్గలేదు

అమెరికాఖజానామంత్రి ప్రకటన

వాషింగుటను, సెప్టెంబరు 16 అమెరికాప్రభుత్వ ఖజానాశాఖ కార్యదర్శియగు జాన్ డబ్లియు స్నయిడరుగారు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు బంగారము యొక్క డాలరు ద్రవ్యమానములో మార్పు చెందదు అని చెప్పారి

అట్టి మార్పును చేయవలెనన్న ఉద్దేశం నాకులేదు ఈ విషయములో నేను నిర్ధారణగా చెప్పగలను

స్నయిడరుగారు అంతర్జాతీయ ద్రవ్యనిధియొక్క ప్రపంచ బ్యాంకుయొక్క నాల్గవ వార్షిక సమావేశమునకు అమెరికా సంయుక్తరాష్ట్రము గవర్నరుగా హాజరు అగుటకు పోవుచున్నారు దక్షిణాఫ్రికా బంగారు గనులలోనుండి ఉత్పత్తిఅగుచున్న కొత్త బంగారము కోసగుంతను బహిరంగపరుచుటకు అమ్మివేయవలయునని దక్షిణాఫ్రికా ప్రభుత్వము సూచించెను ఈ విషయమై అంతర్జాతీయ ద్రవ్యనిధి డైరెక్టరులు ఏమైనా ఆలోచించెదరా యని స్నయిడరుగారిని ప్రశ్నింపగా తాము ఇదివరలో చెప్పిన విషయములనే పునరుద్ఘాటించుచున్నామని చెప్పారి

వెనుకటి వార్షిక సమావేశములకంటె యీ వార్షిక సమావేశము ఎక్కువ ప్రయోజనకారి యని చెప్పారి

ద్రవ్యమానముల మారకపురేట్ల తగ్గింపు విషయమున్ను ప్రపంచమునకు అంతటికి వర్తించెడి బంగారుసరి విషయమున్ను అంతర్జాతీయ ద్రవ్యనిధి డైరెక్టరులే ముఖ్యంగా చర్చించవలసినదై యున్నదిగాని ప్రపంచ బ్యాంకు గవర్నర్లు కాదు గవర్నర్లు చేసెడి సిఫార్సులు ఏమీలేవు

యూరోపియను రాజ్యాల ద్రవ్యమారకపురేట్లను తగ్గించవలెననువిషయము మీరు అంగీకరించెదరా అని స్నయిడరుగారిని ప్రశ్నించగా డాలరు ద్రవ్యాని ల్వలు తక్కువగాఉన్న రాజ్యముల కన్నింటికి ఎగుమతులను వృద్ధిచేయవలెననియే నా అభిప్రాయము అంతర్జాతీయ ద్రవ్యనిధి నివేదికను నేను ఆమోదించుచున్నాను

దక్షిణదేశకవి, పండితసభ

"ఇంగ్లీషు పోవడంవల్ల హిందీకన్న ప్రాంతీయ భాషలకే ఎక్కువ మేలు

విజయవాడ, సెప్టెంబరు 18 నేడు దయం దక్షిణదేశ కవి పండితసభ అతి వైభవంగా జరిగినది శ్రీ సంస్కృత ఆస్థానకవి కృష్ణమూర్తి శాస్త్రిగారు ఆంధ్రకవి పండితులు పెక్కండ్రు విచ్చేసిరి శ్రీ కాశీశ్వరరావుగారు, శ్రీ బూర్గుల రామకృష్ణ రావుగారిని అధ్యక్షులుగ ప్రతిపాదించి, శ్రీ మోటూరు సత్యనారాయణగారిని ప్రారంభింపగోరిరి

శ్రీ సత్యనారాయణగారు సభను ప్రారంభించుచు తాను పండితుడనుకానను, కేవలం ప్రచారకుడనేనని ఇలా చెప్పారి

"ఉత్తర భారతమునందు హిందూస్థాని సాహిత్య సమ్మేళనం స్థాపించి, దేశభాషలన్నింటికి ప్రాధాన్య మొసంగ ప్రచారం చేయుచున్నారు వ్యవహారములన్నియు ప్రాంతీయ భాషలలో జరగాలని ప్రచార సాగుచున్నది ఆంగ్లం వాడుక తగ్గిపోయి, ప్రాంతీయ భాషలు వర్ధిల్లెడును 15 సం॥ లలో ఇంగ్లీషు తొలగింపబడుతుందని అధికార వర్గముల వారు తీర్మాని చినుండిరి అందువల్ల హిందీకి ప్రాముఖ్యత రాగలదని హిందూస్థానీవారనుకొంటున్నారు అట్లు జరుగవచ్చునాని హిందీకన్న యెక్కువగ ప్రాంతీయ భాషలకే యెక్కువ ప్రాధాన్యత రాగలదని నాయుద్దేశం

"దేశభాషలన్నింటిలో తెలుగు మాట్లాడేవారి సంఖ్యయే యెక్కువ, మూడుకోట్లు పైగానున్నారు అరవం మాట్లాడేవారు 2 కోట్లు మాత్రమేగలరు హిందీ మాట్లాడేవారు 15 కోట్లు ఉన్నా, హిందీ మాత్రభాషగలవారి సంఖ్య చాలా తక్కువ మిగిలినవారంతా లిపిలేని యితర హిందీ సన్నిహిత భాషలు పయోగించుచు కనుక యితర భాషలన్నింటికన్న తెలుగు భాషకే ప్రాధాన్యత యెక్కువ పతి వధానం పద్ధతి యితర భాషలు దేనిలోను లేదు ఒక్క తెలుగులోనే గలదు తెలుగు యొక్క మాధుర్యం తెలుగు సంగీతమే చాటుచున్నది అని అన్నారు

అధ్యక్షోపన్యాసము

అధ్యక్షులు శ్రీ బూర్గుల రామకృష్ణ రావుగారు, తెలంగాణాతో చేరిన అఖిలాంధ్ర రాష్ట్ర స్థాపన రూపు మేరలో నున్నదనియు తెలుగు ఆస్థాన కవియగు శాస్త్రి గారు గద్వాల వనపర్తి మున్నగు తెలంగాణా రాజ్యాలందు సన్మానం పొందుట వల్ల నిజాం ఆంధ్ర రాష్ట్రాల సన్నిహితత్వం రుజువగుచున్నదనియు చెప్పారి సైతిక రాజకీయ విప్లవములు వచ్చుటచే భాషా చైతన్యం కూడ కల్గుచున్నదనియు జాతీయతకు భంగం లేకుండా ప్రాంతీయ భాషను వృద్ధి పొందించు కోవాలనియు మాచించిరి రెండు భాషలు రెండు సంస్కృతులు సమ్మేళన మయినపుడు ఒకదాని ప్రాబల్యం యింకొక దానిపై నుండుట తప్పదు తెలుగు పై సంస్కృత ప్రాబల్యం గలదు తమిళం ఎక్కువ ప్రాచీనమయినా సంస్కృతానికి తెలుగే యెక్కువ సన్నిహిత మయినది" అని తెలుగు భాషా ప్రాశస్త్యము నుద్గడించిరి

జిల్లాజడ్జీల, సబు జడ్జీల నియామకం

209 వ నిబంధన పై రాజ్యాంగ పరిషత్తులో చర్చ

న్యూఢిల్లీ సెప్టెంబరు 16 జిల్లా జడ్జీలు సబు జడ్జీల నియామకం, ప్రొమోషను గురించి రాజ్యాంగపరిషత్తులో 209 ఎ, 209 బి 209 సి 209 డి 209 ఇ అనే అయిదు కొత్త నిబంధనలను డా॥ అంబేద్కరు నేడు రాజ్యాంగపరిషత్తులో ప్రతిపాదించారు

సబు జడ్జీలను నియమించడమే కాక సబు కోర్టులను హైకోర్టు కింద ఉంచడం ఈ నిబంధనల ఉద్దేశం ఇందులో మేజిస్ట్రేటులనూ వారి వారి కోర్టులనూ మాత్రం చేర్చలేదు పాలక శాఖకూ న్యాయ శాఖకూ పూర్తిగా తెగ తెంపులు జరిగితే గాని వీటి విషయం తేలదు

ఏడేళ్ల పాటు హైకోర్టులో లాయరుగా పనిచేసిన వాణ్ణి మాత్రమే జిల్లా జడ్జిగా నియమించాలని కులశేఖర చాలీహా అన్నారు

ఈ నిబంధనలు మేజిస్ట్రేటు కోర్టులకు వర్తించడానికి కాల పరిమితి ఏర్పరచాలని పండిట్ భార్గవ సవరణ ప్రతిపాదించారు కుంజ్రూ, జిలా జడ్జీలను నియోగించి ప్రొమోషను ఇచ్చే అధికారం హైకోర్టు కుండాలన్నారు

జిల్లా జడ్జి నియామకంగురించి రాష్ట్ర గవర్నరుకూ హైకోర్టుకూ అభిప్రాయ భేదం ఏర్పడితే గవర్నరు ఇచ్ఛానుసారం జరగాలని అర్. కే సిద్ధా అన్నారు

జిల్లా జడ్జీల నియామకం రాష్ట్ర ప్రభుత్వాలు చేయరాదని బ్రజేశ్వర ప్రసాదు అన్నారు

డా॥ అంబేద్కరు పై విమర్శలకు సమాధానాలు చెప్పిన అనంతరం నిబంధనలన్నీ ఆమోదించ బడినవి

రాజ్యాంగ పరిషత్తువారు 215 వ అంశాన్ని ఆమోదించారు అండమాను నికోబారు దీవులు మొదలైన ప్రాంతాల పరిపాలనకు సంబంధించిన ఈ అంశంలో చీఫ్ కమిషనరు ద్వారా అధ్యక్షుడు పరిపాలించాలనీ శాసనాలు అమలు జరపాలనీ ఉన్నది

ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వం కింద ఉన్న లక్కదీవి మలదీవి కేంద్రం కిందికి పోవాలని టి, టి కృష్ణమాచారి అన్నారు

తరువాత 303వ అంశం చర్చకు వచ్చింది రాజ్యాంగానికి సంబంధించిన నిర్వచనాలు ఇందులో ఉన్నవి "ఇండియా, "ఇండియను క్రైస్తవుడు అనే రెండుమాటలు మినహాగా మొదటి 11 మాటలున్నూ ఆమోదించబడినవి చర్చించబడిన తొమ్మిది మాటలలో ఒకటి కొట్టివేయబడినది

"విదేశము అనేమాటకు ఇండియా కాని దేశమని అర్థం అయితే కొన్ని సందర్భాలలో అగ్రతీర్థుడు కొన్ని దేశాలు విదేశాలు కావని ప్రకటించవచ్చు ఉదాహరణ మలయా

సభ రేపటికి వాయిదా పడింది

పాకిస్థాను ఆక్రమిత కాశ్మీరులోని దుర్మార్గచర్యలు

శ్రీనగర, సెప్టెంబరు 17 కాశ్మీరులోని ఊరికి దక్షిణముగానున్న పాకిస్థాను ఆక్రమిత ప్రాంతంలోని గోహాలాకా గ్రామమునందు నివసించు 11 కాశ్మీర కుటుంబములు సుమారు 80 మంది గత వారమున దు పాకిస్థాను ఆక్రమణ పరిహద్దులను దాటి ఇండియాప్రభుత్వ ఆక్రమణ ప్రాంతములోనికి వలసవచ్చిరి ఈరీతిగా వలసవచ్చిన కుటుంబములలో భానుమహమ్మదు గారిట్లు చెప్పారి

అచటనుండి వలసపోవుటకు సిద్ధమవుచుండగా వారిని తుపాకీతో కాల్చివేయదమని ఒక పాకిస్థాన్ పోలీసు వారిని బెదరించెను వారికి అన్నవస్త్రములు లోపము లేకుండా కాపాడెదమని అచటి కాపాసీదారు అంతకుముందే వారికి ఆశ పెట్టెను కాశ్మీరు సంస్థానం పాకిస్థానులో చేరవలెనని కోరుచు ఆ కుటుంబము వారు వోట్లు యిచ్చుటకు వాగ్దానము చేసినయెడల వారికి అన్నవస్త్రములకు లోపము చేయము అని చెప్పిరి

ఆజాదు కాశ్మీరు ప్రభుత్వ ప్రాంతములోని పరిస్థితులు చాలా అధ్వాన్నముగా నున్నది నేను నివాసంగా ఉంటున్న గ్రామంలో 125 మందిని పశువులందరి 1 000 పశువులను అపహరించిరి అచటి ప్రజల ఉన్ని శాలువలు ధాన్యపుబస్తాలు విలువగ వస్తువులను దోచుకొనిపోయిరి అందువల్ల ప్రాణమానములను రక్షించుకొనుటకై మేము కొండలలోనికి పారిపోయి ఇండియాప్రభుత్వ వశమందున్న కాశ్మీర్ ప్రాంతములోనికి వచ్చితిమి

అంధ్రలో వినోబభావే పర్యటన

గుంటూరు, సెప్టెంబరు 16 ఆంధ్రలో వినోబభావే పర్యటనను గురించి గొల్లపూడి సీతారామశాస్త్రిగారట్లు తెలియజేస్తున్నారు వినోబభావేగారు యీ నెల 18, ఉదయం తెనాలివచ్చి పాయంకాలం వినయాశ్రమానికి వెళ్లుతారు వారు అక్కడ 19 నుండి 22 వరకు ఉండి ఆశ్రమ వార్షికోత్సవము తిలక్ జాతీయ పాఠశాల రజతోత్సవములలో పాల్గొంటారు 23, 24 లలో తెనాలిలో గాంధి ఆశ్రమం 25 26 లలో భీమవరం ప్రకృతి ఆశ్రమం 27, 28 లలో అనకాపల్లి గాంధి ఆశ్రమం 29, 30 లో కొవ్వూరు, రాజమండ్రి అక్టోబరు 1 విజయవాడ 2 3 లలో మంచిరాల (హైద్రాబాద్) సేవాశ్రమాలలో పర్యటించి 4 న తిరిగి వార్ధా వెళ్లుతారు

ఒంగోలు ఎలక్ట్రిసిటీ

ప్రభుత్వంవారు వశపరచుకొనుట

మదరాసు సెప్టెంబరు 16 ఒంగోలు ఎలక్ట్రికలు కంపెనీ ప్రభుత్వంవారు కైకొని తమ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు ద్వారా నిర్వహించే స్కీము ప్రభుత్వం వారు మంజూరుచేసిరి ముందుగ యూ 5 52 లక్షలు ఐదేండ్లలో యూ 3 35 లక్షలు దీనికి ఖర్చగును ఈ మార్పువలన ఎలక్ట్రిసిటీ సప్లయి బాగుపడును



విజాయ్ ఆల్ స్టీల్ వెస్టుఎండ్ పేటెంట్ ఎవర్‌బైలిట్ స్టీల్ రు 105/

గర్వింపదగిన పనితనము

జెట్ విమానం తయారుచేయుటకు అనేక సంవత్సరాల అనుభవం పరిశోధన పట్టింది నేడు దాన్ని చేసినవారు నడిపించేవారు దాని పనితనానికి సమానంగా గర్విస్తున్నారు

మన నిత్యజీవితములో గూడ యితర పురోగమనముల దు అట్టి గర్వింపదగిన పనితనము గలదు ఉదాహరణకుమేము మా గడియారాలకు గర్వపడుతున్నాము ఒక్కొకదానిలో అనుభవయుతమైన పనితనం మేలురకము మిడిసామానులు ఇమిడియున్నవి

వెస్టుఎండ్ వాచ్ కంపెనీ 75 ఏండ్ల పైగా నుండి నమ్మకానికి మారుపేరుకుకు తగిన గడియారములను తయారుచేయులో ఇండియా యందు సర్వత్రా ఎంతో ప్రఖ్యాతిని గడించినది

వెస్టుఎండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి & కలకత్తా

WEST END WATCH CO.
BOMBAY CALCUTTA

Dodge సైజుకు పవరుకు అందానికి



క్రొత్త డాడ్జిలో ప్రయాణం చేస్తే నూతనమైన ప్రయాణ సుఖమును అనుభవించెదరు ఇదివరకు కంటె ప్రయాణము మృదువుగాను శీఘ్రముగాను ఎక్కువ సౌఖ్య కరముగాను నడుపుటకు మీకు ఎక్కువ సులభము సౌకర్యము పవరు పనితనము అదము చేకూరునట్లు బాగ సైవ యీ డాడ్జి డిజైను చేయబడినది ముందుమంది వెనుకవరకు మన్నగా నుండుటయే ఈ క్రొత్త డాడ్జియొక్క ముఖ్య విశేషము

Dodge

ప్రదర్శనముకొరకు మాడి దనుమాడ ది

THE PREMIER AUTOMOBILES LTD.
CONSTRUCTION HOUSE BALLARD ESTATE BOMBAY
FACTORY AGRA ROAD KURLA
A WALCHAND INDUSTRY

మద్రాసుప్రెసిడెన్సీ మైసూరుస్టేట్ త్రావెన్కూర్ & కొచ్చిన్ యునైటెడ్‌స్టేట్సుకు డీలర్లు: అడ్డిసన్ అండ్ కంపెనీ లిమిటెడ్, మౌంట్‌రోడ్డు, మద్రాసు

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇదిజలుబు దగ్గు ప్రారంభదశలోను ముదిరినను, రొమ్ము పడిశము, న్యూమోనియా కక్కువాయిదగ్గు వుబ్బసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స

బెంగాల్ కెమికల్
కలకత్తా బొంబాయి

ఏజంట్లు ఎ॥ దేశాయ్ గౌండర్ అండ్ కో, 41 బందరువీధి మద్రాసు

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street G T Madras